

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 18, నవంబర్ 2026 16 పేజీలు



2లో

పింఛన్ల నిరీక్షణకు తెర...

ప్రజా పాలన ప్రభుత్వంలో 4.68 లక్షల పింఛన్‌లు పంపిణి

చిగురుమామిడి మండలంలో 550 మందికి చేయూత పింఛన్లు మంజూరు...

అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్లు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, ప్రభాత వార్త : ప్రజా పాలన ప్రభుత్వం లో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్రంలో కొత్తగా 4. 68 లక్షల, ఏడు రకాలైన కొత్త పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. చిగురుమామిడి మండలం కేంద్రం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో చేయూత పింఛన్ పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వృద్ధులకు పెన్షన్లు అందించాలనే డిమాండ్ మేరకు త్వరలోనే దరఖాస్తులు స్వీకరించి అర్హులందరికీ పెన్షన్లు అందిస్తామని, సరైన ఆధారాలు లేక పెన్షన్లు తిరస్కరణకు గురైన వారికి మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు.

దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలి

అలుగునూరులో భారీ బహిరంగ సభ.. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల



16లో

కరీంనగర్, ప్రభాతవార్త,ప్రతినిధి : ఈ నెల 29న అలుగునూరులో నిర్వహిం చనున్న దీక్షా దివస్ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపుని చ్చారు భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలని, జన సమీకరణ నుంచి సభా నిర్వహణ వరకు ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.

అంజన్న నిజరూప దర్శనానికి డిప్యూటీ సీఎం, గవర్నర్‌కి ఆహ్వానం





16లో

నిజ రూప దర్శనానికి కొండగట్టు అంజన్న రెడీ..!



2లో

20 వరకు కొనసాగనున్న హోమాలు, స్వామివారి చందనం తొలగింపు 21 నుండి భక్తులకు అసలు రూపంలో అంజన్న దర్శనం



మల్యాల, ప్రభాతవార్త: 60 ఏళ్ల అనంతరం కొండగట్టు అంజన్న క్షేత్రంలో చేపడుతున్న మహాద్భుతమైన చందనోత్సవ కార్యక్రమంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది, ఏటా జరిగే చిన్న, పెద్ద హనుమాన్ జయంతులకు రాష్ట్రం లోని నలుమూలల నుండే కాకుండా, నాలుగు రాష్ట్రాల నుండి స్వామివారి భక్తులు తరలివస్తారు,అలాంటి కొండగట్టు అంజన్న ఆలయం లో అరుదైన 60 ఏళ్ల అనంతర స్వామి వారిపై పెరుక పోయిన చంద నం, సిందూరం తొలగించి, స్వామి వారి నిజరూప దర్శనం కు చేపట్టిన చందనోత్సవం ఇప్పుడు భక్త కోటి జనం లో హాట్ హాట్ ఆధ్యాత్మిక చర్చ నడుస్తోంది, ఈ మహత్తర ఘట్టంకు ఈనెల 15 న అంకురార్పణ జరగగా, మూడవ రోజైనా మంగళవారం ఆలయంలో వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో యాగ శాలలో పూర్ణాహుతి, అగ్ని ప్రతిష్ట, స్థాపిత దేవత హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు,

ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్ష

ధాన్యం కొనుగోలు పకడ్బందీగా నిర్వహించాలి

కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి కలెక్టర్ సత్యప్రసాద్

ప్రభాతవార్త, జగిత్యాల బ్యూరో బ్యూరో : ఖరీఫ్ (వానాకాలం) ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాలో ప్రతిపాదించిన అన్ని కొనుగోలు కేంద్రాలలో పూర్తిస్థాయిలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారు లతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు.



2లో



పదెండ్ల పింఛన్ల నిరీక్షణకు తెర...

ప్రజా పాలన ప్రభుత్వంలో 4.68 లక్షల పింఛన్‌లు పంపిణి

చిగురుమామిడి మండలంలో 550 మందికి చేయూత పింఛన్లు మంజూరు... అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్లు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, ప్రభాత వార్త : ప్రజా పాలన ప్రభుత్వం లో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్రంలో కొత్తగా 4. 68 లక్షల, ఏడు రకాలైన కొత్త పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. చిగురుమామిడి మండలం కేంద్రం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో చేయూత పింఛన్ పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వృద్ధులకు పెన్షన్లు అందించాలనే డిమాండ్ మేరకు త్వరలోనే దరఖాస్తులు స్వీకరించి అర్హులందరికీ పెన్షన్లు అందిస్తామని, సరైన ఆధారాలు లేక పెన్షన్లు తిరస్కరణకు గురైన వారికి మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి కొత్త పెన్షన్ల నగదు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు మండల సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇచ్చి ఆదాయ మార్గాలు కల్పిస్తున్నామని, గ్రామాల్లో శుభకార్యాలకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మహిళా సంఘాల ద్వారా ఉచితంగా స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, హుస్నాబాద్ నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు, తాజాగా మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ వివక్షకు తావులేకుండా అర్హులైన పేదలకు, ఆడపిల్లలు ఉన్న కుటుంబాలకు, గుడిసెల్లో నివసించే వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం కరీంనగర్ మెడికల్ కాలేజీని ఈ మండలానికి దత్తత తీసుకున్నామని, ఆరోగ్యశ్రీ వైద్య చికిత్స పరిమితిని 5



లక్షల రూపాయల నుంచి 10 లక్షలకు పెంచామని, మహిళా సంఘాలకు 79 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించామని, వడ్డీ లేని రుణాల పరిమితిని 5 లక్షల నుంచి,10 లక్షల వరకు పెంచామన్నారు. మహిళా సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని, గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని, ఎంఎంఆర్3 పనులకు సంబంధించి టెండర్లు కూడా పూర్తయ్యాయని అన్నారు. భవిష్యత్తులో నీటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలు చేపడుతున్నామని, యువత చెడు వ్యసనాలకు, ఫోన్లు, టీవీలకు బానిసలు కాకుండా క్రీడల వైపు మళ్లించేందుకు ప్రతి గ్రామంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో కోర్టులు ఏర్పాటు చేస్తామని, క్రీడా మైదానాలు, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటుకు చిన్న గ్రామాలకు లక్ష, పెద్ద గ్రామాలకు 2 లక్షల చొప్పున నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం కూడా ఉంటుందన్నారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటనలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు అందిస్తామన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని, భూమి ఉన్నా లేకపోయినా ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ మండలంలో ఇప్పటికే 6,700 పెన్షన్లు ఉండగా, కొత్తగా మరో 550 పెన్షన్లు మంజూరు చేశామన్నారు. భూగర్భ జలాల పెంపునకు ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు, పంట పొలాల్లో ఫామ్ పాండ్స్, ప్రతి గ్రామంలో 4 నుంచి 5 ఊటకుంటలు నిర్మించుకోవాలని మంత్రి మండల ప్రజలను, అధికారులను కోరారు. ఈ నెల 21న మండలంలోని దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఇందులో కృత్రిమ అవయవాలు, ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు, ఊతకర్రలు, బెల్టులు, టాయిలెట్ చైర్లు తదితర సహాయక పరికరాలను అర్హులకు ఉచితంగా అందిస్తాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ చిత్రా మిశ్రా, జిల్లా, మండల ఉన్నత అధికారులు, మార్కెట్ కమిటీ, ప్యాక్స్ చైర్మన్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పై అధికారులతో సమీక్ష

ధాన్యం కొనుగోలు పకడ్బందీగా నిర్వహించాలి

కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి కలెక్టర్ సత్యప్రసాద్

ప్రభాతవార్త, జగిత్యాల బ్యూరో బ్యూరో ఖరీఫ్ (వానాకాలం) ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాలో ప్రతిపాదించిన అన్ని కొనుగోలు కేంద్రాలలో పూర్తిస్థాయిలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూవానాకాలం పంట సీజన్‌లో జిల్లావ్యాప్తంగా మొత్తం 438 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు ఎఫ్ ఎ క్యూ ప్రమాణాల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చిన వెంటనే కొనుగోలు చేసేలా అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 30 శాతం పంట కోతలు పూర్తయ్యాయని, ప్రస్తుతం ప్రైవేటు వ్యాపారులు మద్దతు ధర కంటే అధిక ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ధాన్యంలో తేమ శాతం ఎఫ్.ఏ.క్యూ. నిబంధనల పరిధిలో ఉన్నట్లయితే కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అవసరమైన సందర్భాల్లో గోదాములో భద్రపరిచేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ధాన్యాన్ని గోదాములకు తరలించే సమయంలో తేమ శాతం విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు వినియోగించే వాహనాల కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు జీపీఎస్ ట్రాకింగ్ పరికరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రైవేటు కొనుగోళ్ల పై రైతులకు స్వేచ్ఛ కల్పించాలిప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం జిల్లాలో పండించిన ధాన్యంను ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేసే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినప్పుడు నాణ్యతా



ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.ప్రైవేటు మార్కెట్‌లో రైతులకు మంచి ధర లభిస్తున్నప్పుడు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రైతులపై ఎలాంటి ఒత్తిడి చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు తమ పంటను ఎక్కడ విక్రయించుకోవాలనే విషయంలో పూర్తి స్వేచ్ఛ ఉండాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ప్రసునాంబ, సివిల్ సప్లై అధికారులు, డి ఎ ఓ, సి పి ఓ, ట్రాన్స్పోర్ట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బావుపేటలో మా భూమి రథయాత్ర

కొత్తపల్లి ప్రభాతవార్త ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్రలు భాగంగా మంగళవారం కొత్తపల్లి మండలం బావు పేట (అసిఫ్ నగర్) గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు గడపగడపకు పదివేల కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా మా భూమి రథయాత్ర కార్యక్రమం నిర్వహణ కొనసాగుతుందని తెలంగాణలో ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల బలగం 90 శాతం పైగా ఉందని వారి ఐకవత్యంతో రాజ్యాధికారణ సాధన లక్ష్యంతో దళితులు వెనుకబడిన వర్గాలు అణగారిన వర్గాలు అన్ని ఏకమై తమ సంక్షేమం కొరకు తామే పాలించుకునే విధంగా చైతన్యపరులు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్టియు రాష్ట్ర కార్యదర్శి జిందాం రాంప్రసాద్ ఏఎంసి డైరెక్టర్ రావణవేణి సంపత్ జేఏసీ ఉపాధ్యక్షుడు మునావర్ బద్దిపల్లి సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్ ఎలగందుల సర్పంచ్ నిమ్మల అంజయ్య జేరిపోతుల కార్తీక్ ఎం శ్రీకాంత్ చందు వెంకటేష్ కార్తీక్ శ్యాంసుందర్ వెంకటేష్ రుత్విక్ హర్షవర్ధన్ సాయి చరణ్ సాయి తేజ గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



నిజ రూప దర్శనానికి రెడీ అవుతున్న కొండగట్టు అంజన్న

20 వరకు కొనసాగనున్న హోమాలు, స్వామివారి చందనం తొలగింపు

21 నుండి భక్తులకు అసలు రూపంలో అంజన్న దర్శనం

మల్యాల, ప్రభాతవార్త: 60 ఏళ్ల అనంతరం కొండగట్టు అంజన్న క్షేత్రంలో చేపడుతున్న మహాద్భుతమైన చందనోత్సవ కార్యక్రమం తో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది,ఏటా జరిగే చిన్న, పెద్ద హనుమాన్ జయంతులకు రాష్ట్రంలోని నలుమూలల నుండే కాకుండా, నాలుగు రాష్ట్రాల నుండి స్వామివారి భక్తులు తరలివస్తారు,అలాంటి కొండగట్టు అంజన్న ఆలయం లో అరుదైన 60 ఏళ్ల అనంత్నర స్వామి వారిపై పెరుక పోయిన చంద నం, సిందూరం తొలగించి, స్వామి వారి నిజరూప దర్శనం కు చేపట్టిన చందనోత్సవం ఇప్పుడు భక్త కోటి జనం లో హాట్ హాట్ ఆధ్యాత్మిక చర్చ నడుస్తోంది, ఈ మహత్తర ఘట్టంకు ఈనెల 15 న అంకురార్పణ జరగగా, మూడవ రోజైనా మంగళవారం ఆలయంలో వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో యాగ శాలలో పూర్ణాహుతి, అగ్ని ప్రతిష్ట, స్థాపిత దేవత హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అంతేకాకుండా గర్భగుడిలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి మూలవిరాట్ పై చందనం తొలగింపు కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా , చందనం తొలగించడానికి ప్రత్యేకించి ఉపకరణాలను వాడుతున్నారు, పలు దేవతా వృక్షాలు, బంగారు వెండి తాపడంతో తయారు చేయించిన చందనం తొలగించే సరాతం తో పాటు జువ్వి, మామిడి, మర్రి, రావి, మేడి వంటి కలప తో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం చందనం తొలగించు ప్రక్రియను కొనసాగిస్తున్నారు, చందనం తొలగింపు ఈనెల 20 వరకు నిర్వహించనున్నారు, కాగా ఈనెల 21న శ్రీ స్వామివారి నిజరూప దర్శనాన్ని భక్తులకు కల్పిస్తారు, అయితే ఈ నెల 20 వరకు ఆలయంలో అన్ని ఆర్జిత సేవలను నిలిపి వేయడం తో పాటు గర్భగుడిలో శ్రీ స్వామివారి మూలవిరాట్ దర్శనం కూడా నిలిపివేశారు, భక్తులకు తాత్కాలికంగా బాలాలయంలో చెక్కతో చేయబడిన శ్రీ స్వామి వారి ప్రతిరూపాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు జరుపుతున్నారు, భక్తులు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుంటున్నారు, ఇదిలా ఉండగా, ఈనెల 21 నుండి ప్రతిరోజు 50వేలకు పైగానే భక్తులు తలువచే అవకాశం ఉందని అధికారులు వంచన వేస్తున్నారు, అంతేకాకుండా కొండగట్టు అంజన్న నిజరూప దర్శనం మహాభాగ్యమని ,ఈ దర్శనానికి తరలిరావా లని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో సీఎం, డిప్యూటీ సీఎం, గవర్నర్, స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు ఈ మేరకు ఆహ్వాన పత్రికలను అందజేశారు,

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా..

ఇందిరమ్మ జీవిత బీమా పథకంపై అధికారుల కసరత్తు ..

సర్పంచులు, కార్యదర్శులకు ఎంపీడీఓ స్వరూప దిశానిర్దేశం ..

అర్హులందరికీ పథకం అందేలా చర్యలు

కొడిమ్యాల, ప్రభాతవార్త: పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై మండల స్థాయిలో అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించే ఈ పథకం అమలులో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అధికారులు ముందస్తు కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఈ. స్వరూప ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యాలు, అర్హతలు, నమోదు విధానం, అవసరమైన ధ్రువపత్రాలు, నామినీ ఎంపిక తదితర అంశాలపై అధికారులకు వివరించారు.



ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త ప్రభుత్వం నిర్వహించే వరి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రైతులకు సూచించారు మంగళవారం మండలం లోని గంగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాన్ని, మొట్లపల్లి గ్రామంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వే బృందాలకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని, భూములకు సంబంధించిన వివరాలను సర్వే బృందాలకు అందించి సర్వే ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలనిసూచించారు. వానాకాలం పంటకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు ఏడు రకాల సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. బోనస్‌తో కలిపి రైతులకు క్వింటాలుకు సుమారు రూ.2,961 ధర లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించేలా విస్తృత అవగాహన కల్పించాలని అధికారులనుఆదేశించారు. రైతులు ధాన్యాన్ని



పూర్తిస్థాయిలో ఆరబెట్టి, నిర్దేశిత తేమ శాతం వచ్చిన అనంతరం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రాముడు, ,, మంగపేట సర్పంచ్ శ్రీనివాస్, కిష్టంపేట సర్పంచ్ భాగ్యలక్ష్మి,మొట్లపల్లి సర్పంచ్ మనోహర్ రావు, మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్పు విజయ రమణారావు

664 మందికి పింఛన్లు, 43 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి... ప్రభుత్వ విప్, విజయరమణ రావు

ప్రభాత వార్త ఓదెల: రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని ప్రసన్న గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి 664 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 43 మంది లబ్ధిదారులకు రూ.43,04,988 విలువైన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదలు, మహిళలు, చేనేత, గీత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఓదెల మండలంలో మంజూరైన 664 నూతన పింఛన్లలో 144 మంది దివ్యాంగులు, 55 మంది ఒంటరి మహిళలు, 125 మంది గీత కార్మికులు, 331 మంది వితంతువులు, 9 మంది చేనేత కార్మికులు ఉన్నట్లు వెల్లడించారు.చిన్నచిన్న సాంకేతిక కారణాలతో పింఛన్లు రాని వారు ఆందోళన



రైతును రాజుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త: రైతును రాజుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని ముత్తారం, గౌరెడ్డిపేట, రాఘవాపూర్, సబ్బితం, రంగాపూర్, దేవునిపల్లి, అందుగులపల్లి, బ్రాహ్మణపల్లి, రాగినేడు, అప్పన్నపేట గ్రామాల్లో సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి, ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని, దళారులకు విక్రయించి నష్టపోవద్దన్నారు. ఎల్‌నినోను దృష్టిలో ఉంచుకొని, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ముత్యాల నరేష్, సర్పంచ్ ఊరగొండ కుమార్, పలువురు సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా రీసర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి మంత్రి శ్రీధర్ బాబు రాముడు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సహకారంతో కృషి చేస్తున్నామని గత తొమ్మిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఆశించిన స్థాయిలో సంక్షేమం అందలేదని విమర్శించారు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేస్తూ పేదల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు త్వరలో సహజ మరణాలకు సైతం ఐదు లక్షల బీమా అందించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని చెప్పారు అలాగే ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, ఎంపీడీవో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు

రైతన్నకు మద్దతు ధర.. అదనంగా రూ. 500 బోనస్

జూలపల్లి,ప్రభాతవార్త: రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు,వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందించడమే లక్ష్యంగా పెద్దాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది.జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆవరణలో జూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి.మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మ పోచాలు. స్థానిక నాయకులతో కలిసి మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోని తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500/ రూ. బోనస్ అందించడం రైతులకు అదనపు ఆర్థి కఊరటనిస్తుందని అన్నారు.కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా సిబ్బందితో బాధ్యతతో వివరించాలని ధాన్యం తూకం, నమోదు,కొనుగోలు తదితర అంశాల్లో పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు తొగరు శ్రీనివాస్, దండే వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ జెల్ల కనకయ్య,బొజ్జ శ్రీనివాస్, పోట్టాల శంకరయ్య, సిరికొండ కొమురయ్య,కంకణాల జ్యోతిబస్,తీగల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి స్వామి,పెసరు స్వామి,హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు



నవంబర్ 22న పెద్దపల్లిలో మెగా జాబ్ మేళా.

ఓదెల,ప్రభాతవార్త: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ నవంబర్ 22న పెద్దపల్లిలోని సింధూర ఐటీఐ కళాశాలలో ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో నిర్వాహకులు మాట్లాడుతూ దాసరి ఉష నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో పలు ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు పాల్గొననున్నాయి. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఓదెల మండలంతో పాటు పెద్దపల్లి ప్రాంతంలోని నిరుద్యోగ యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యోగాలు సాధించి తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న నిరుద్యోగ సమస్యను గుర్తించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దాసరి ఉష చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా నిరుద్యోగాన్ని తగ్గించడంతో పాటు వారి కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడేందుకు ఈ జాబ్ మేళా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ ఇలాంటి కార్యక్రమాలకు తామెప్పుడూ సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు మచ్చ రాహుల్, జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వల చరణ్, ఓదెల గ్రామ అధ్యక్షుడు తూడి శ్రీధర్ (సిద్దు), బీఆర్ఎస్ నాయకులు బిరం రవి, పల్లె రాకేష్, తూడి సురేష్, మాట్ల సతీష్, బొడ్డు అనిల్ కుమార్, ముంజల మధు తదితరులు పాల్గొన్నారు.



ఓదెలలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

ఓదెల,ప్రభాతవార్త: ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్ వేదికగా భారతదేశ ప్రతిష్టను కించపరిచేలా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమంలో భాగంగా ఓదెల మండల కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మ దహనానికి సిద్ధమైన బీజేపీ నాయకులను పోత్కపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ అరెస్టయిన వారిలో ఓదెల మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్, బీజేవైఎం పెద్దపల్లి జిల్లా మాజీ కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, బీజేవైఎం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కొంగర అనిల్, బీజేవైఎం మండల నాయకులు కారెంగుల నవీన్, దాత రాకేష్, అనిల్ రావు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, బీజేవైఎం నాయకులు రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లిలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ పోటీలకు దేశ అభివృద్ధిలో యువత పాత్ర అనే అంశాన్ని కేటాయించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ పెద్దపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని పెద్దపల్లి సీఆర్‌పీ బాలసాని వెంకటేష్, సుందరగిరి శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు యునుస్ ఖాద్రి, గ్రంథపాలకురాళ్లు బి. కవిత, ఎం. భారతి, గ్రంథాలయ సిబ్బంది సి.హెచ్. స్వరూప, ఎం.డి. షేర్ ఖాన్, జి. సదానందం తదితరులు పాల్గొన్నారు.



సాంఘిక సంక్షేమ పాఠశాలలో వాచ్ మెన్ పై విద్యార్థుల దాడి

పాఠశాల ఫర్నిచర్, టీవీ, బైక్ ధ్వంసం

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రెసిడెన్షియల్ జూనియర్ పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి వాచ్ మెన్ పై పదవ తరగతి విద్యార్థులు దాడికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల



పట్టణంలోని కల్లూరు రోడ్డు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో సోమవారం అర్ధరాత్రి కొంతమంది విద్యార్థులు నైట్ వాచ్ మెన్ గా పనిచేస్తున్న తిరుమల్ పై ముకుమ్మడిగా దాడి చేసి గాయపరిచారు. రాత్రివేళ విద్యుత్ నిలిపివేసి పాఠశాలలోని ఓ గదిలో పడు కున్న వాచ్ మెన్ పై తలుపులు బద్దలు కొట్టి లోనికి ప్రవేశించిన విద్యార్థులు అంది వచ్చిన వస్తువులతో దాడికి పాల్పడగా,వాచ్ మెన్ అరుపులు విన్న నరేందర్ అనే ఉపాధ్యాయుడు అడ్డుకునే ప్రయత్నం చేయగా స్వల్ప గాయాలు అయ్యాయి. విద్యార్థులు పాఠశాలలోని ఫర్నిచర్, టీవీతో పాటు వాచ్ మెన్ కు చెందిన ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు. కాగా కొంతమంది విద్యార్థులు రాత్రి వేళల్లో పాఠశాల గదుల నుంచి బయటకు



వచ్చి ఆరు బయట తిరగడం, ఇతర విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువెళ్లినందుకు తనపై కక్ష పెంచుకొని తనపై దాడి చేశారని బాధితుడు తిరుమల్ తెలిపాడు.విద్యార్థులతో తనకు ప్రాణభయం ఉందని తనను వేరే పాఠశాలకు బదిలీ చేయాలని కోరాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఇన్చార్జి జోనల్ అధికారి పూర్ణచందర్రావు కళాశాలను సందర్శించారు. దాడికి పాల్పడిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి విద్యార్థులు తమ నడవడికను, ప్రవర్తన తీరు మార్చుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, దాడి ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సై బాబురావు ఘటనస్థలిని పరిశీలించి దాడి ఘటనపై వివరాలు సేకరించారు. బాధితుడు తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

టీ ఆర్ పి పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హత్య యత్నంను తీవ్రంగా ఖండిస్తున్నాం

కోరుట్ల ప్రభాతవార్త :

టీ ఆర్ పి పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హత్య యత్నంను తీవ్రంగా ఖండిస్తున్నామని జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న అన్నారు. కోరుట్ల పట్టణంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల రాజకీయ, సామాజిక, రాజ్యాంగబద్ధమైన హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, వారి హక్కుల సాధన కోసం ప్రజలను చైతన్యపరిచే లక్ష్యంతో చేపట్టిన బీసీ రాజ్యాధికార పాదయాత్ర జరుగుతున్న సమయంలో వలిగొండ నుంచి తొర్రూరు హైవే లో లారీతో వాహనాలను ఢీకొట్టిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ప్రమాదం జరిగిన పరిస్థితులు అత్యంత అనుమానాస్పదంగా ఉన్నాయని తీన్మార్ మల్లన్న భద్రతపై తీవ్రమైన ఆందోళన కలిగిస్తోందన్నారు. తీన్మార్ మల్లన్న రాజకీయ కార్యకలాపాలను వ్యతిరేకిస్తున్న కొందరు వ్యక్తులు, వెనుకబడిన తరగతుల రాజకీయ సాధికారత కోసం తాను చేస్తున్న పోరాటాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో ఈ ప్రమాదాన్ని ఉద్దేశపూర్వకంగా సృష్టించి ఉండవచ్చని బలంగా అనుమానిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని



నిష్పక్షపాతంగా విచారించాలని దోషులను కఠినంగా శిక్షించాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఎవరు కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షుడు ఎన్నం రాజశేఖర్, జగిత్యాల జిల్లా యువత ప్రధాన కార్యదర్శి గడ్డం సతీష్, జగిత్యాల జిల్లా ఇంచార్జి ఆరే శేఖర్, మల్యాల మండల అధ్యక్షుడు బొమ్మెన శ్రీహరి, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు గుండేటి రాజిరెడ్డి, ఇబ్రహీంపట్నం మండల యువత అధ్యక్షుడు గుండాల సాగర్, వర్షకొండ గ్రామ అధ్యక్షుడు పుట్ట కొక్కుల నర్సయ్య, గాదె శ్యాం, మహమ్మద్ షకీల్ పాషా, వేముల నవీన్, తదితరులు పాల్గొన్నారు

కోరుట్ల వార్త



శ్రీ వేంకటేశ్వర ఆలయ హుండీ లెక్కింపు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయ వడ్డీలను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో సోమవారం లెక్కించారు. ఈ హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ. 1లక్ష 59 వేల 816 ఆదాయంగా సమకూరింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రాజమొగిలి, ఆలయ ఈవో విక్రం, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ఆలయ అర్చకులు వీరినంది నరసింహాచారి, చైర్మన్ నరసయ్య, ధర్మకర్తలు శ్రీనివాస్, విజయ్, దివాకర్, రాములు, పద్మ, శ్రీ వల్లి సేవాసమితి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని కమిషనర్‌కు వినతి



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని పలు ప్రాంతాలు ఐలాపూర్ రోడ్డు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు కల్లూరు రోడ్డు లోని రైల్వే బ్రిడ్జి వద్ద, త్రిశక్తి మాతా ఆలయం ముందు గడి గురుజులు మినీ ట్యాంకు బండ్ ముందు పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించి పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని కోరుతూ భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత నెలకొంటోందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం కోరుట్ల పట్టణ అధ్యక్షుడు దమ్మ సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తైరాల ప్రశాంత్, కోశాధికారి మిట్టపల్లి వెంకట సాయి, ఉపాధ్యక్షులు వాసం లోకేష్, కుక్కల బలరాం, అల్లే రాజేందర్, కార్యదర్శులు గుద్దేటి మనోజ్, గోదా శ్రీకాంత్, సామల్ల సాయి, జిల్లా మీడియా కోకన్వీనర్ దామ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

.జిల్లాలో కొత్తగా 13,958 మందికి పెన్షన్లు మంజూరు..

ప్రతి నెలా రూ.49 కోట్లకు పైగా పంపిణీ...

.మన్నెగూడెంలో చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ

భీమారం, ప్రభాతవార్త:

ఇందిరమ్మ రాజ్యంలో పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా భీమారంలోని మండలం మన్నెగూడెం గ్రామం పద్మశాలి సంఘ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, బోధకాలు, డయాలసిస్, ఎయిడ్స్ బాధితులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జగిత్యాల జిల్లాలోని 25 మండలాల పరిధిలో 2,13,448 మంది లబ్ధిదారులకు ప్రతి నెలా పెన్షన్లు అందిస్తున్నామని, కొత్తగా 13,958 మందికి పెన్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం నెలకు రూ.49 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ భీమారం మండలం లోని 13 గ్రామాల్లో 281 మందికి నెలకు సుమారు రూ.51 లక్షల పెన్షన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళా సంఘాలకు రూ.20 లక్షల వరకు



వడ్డీలేని రుణాలు అందిస్తూ మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. శ్రీనిధి, బ్యాంకు లింకేజీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు సుమారు రూ.67 వేల కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. రైతు కుటుంబాలకు బీమా భరోసా కల్పించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం వంటి సంక్షేమ కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పేదలు, బలహీన వర్గాలు గౌరవప్రదమైన జీవితం గడిపేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందించడమే ఇందిరమ్మ రాజ్య లక్ష్యమని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ అధికారి ఆర్. రఘువరన్, తహసీల్దార్ వసంత, భీమారం, మేడిపల్లి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కోడిగుడ్డు ఆకారంలో వింత టమాటా!

తిమ్మాపూర్‌లో స్థానికులను ఆకట్టుకుంటున్న అరుదైన ఆకారంఆసక్తిగా తిలకిస్తున్న కాలనీ వాసులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త నవంబర్ 17:

సాధారణంగా గుండ్రంగా కనిపించే టమాటా.. అందుకు భిన్నంగా కోడిగుడ్డు ఆకారంలో కనిపించడంతో స్థానికుల దృష్టిని ఆకర్షించింది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ పరిధిలోని ఉపగ్న హోమ్స్‌లో ఈ వింత ఆకారంలో ఉన్న టమాటా కనిపించింది. ఎరుపు



రంగులో కోడిగుడ్డును పోలిన ఆకారంలో ఉండటంతో చూసినవారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతిలో ఒక్కోసారి ఇలాంటి అరుదైన ఆకారాలు కనిపించడం విశేషమని స్థానికులు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు .ఫొటో: తిమ్మాపూర్‌లో కనిపించిన కోడిగుడ్డు ఆకారపు టమాటా

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శ

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన కట్కం రమేష్ తండ్రి పెంటయ్య ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. పెంటయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



వైభవం నుంచి శిథిలావస్థకు..

శాతవాహనుల కాలం నాటి ఆలయానికి ఆదరణ కరువు

స్వయంభూ వేంకటేశ్వరుడిగా భక్తుల విశ్వాసం

మానేరు డ్యామ్ తర్వాత తగ్గిన రాకపోకలు..

పట్టించుకునే నాథుడే కరవు

రోడ్డు, విద్యుత్ సౌకర్యాలు లేక భక్తుల అవస్థలు

ఆలయాన్ని పునరుద్ధరించాలని గ్రామస్థులు, భక్తుల వేడుకోలు

గన్నేరువరం, ప్రభాతవార్త: ఒకప్పుడు భక్తుల సందడితో కళకళలాడిన ఆలయం.. నేడు ఆదరణకు నోచుకోక శిథిలావస్థకు చేరింది. కోరిన కోరికలు తీర్చే స్వయంభూ స్వామిగా భక్తులు కొలిచే శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్వహణ లేక వెలవెలబోతోంది. చారిత్రక నేపథ్యం ఉన్న ఈ ఆలయాన్ని సంరక్షించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆలయం చుట్టూ పిచ్చిమొక్కలు, గడ్డి ఏపుగా పెరిగి ఆలయ ప్రాంగణం అడవిని తలపిస్తోంది. నిత్య ధూప దీప నైవేద్యాలకు నోచుకోక స్వామివారి ఆలయం క్రమంగా శిథిలావస్థకు చేరుతోందని స్థానికులు, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గన్నేరువరం మండలం మైలారం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి సుమారు వెయ్యి సంవత్సరాల చారిత్రక నేపథ్యం ఉందని గ్రామ పెద్దలు చెబుతున్నారు. శాతవాహనుల కాలం నాటి ఆలయంగా ఈ ప్రాంతంలో పేరున్న ఈ క్షేత్రానికి గతంలో ఎంతో ప్రాధాన్యం ఉండేదని స్థానికుల కథనం. పూర్వీకుల నుంచి వస్తున్న విశ్వాసాల ప్రకారం ఇక్కడ శ్రీ వేంకటేశ్వర స్వామి స్వయంభూగా వెలిశారని భక్తులు నమ్ముతారు. ఈ కారణంగానే పరిసర గ్రామాల ప్రజలు స్వామివారిని అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచేవారని చెబుతున్నారు.

ఒకప్పుడు భక్తుల సందడి

గతంలో ఈ ఆలయం పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాల ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండేదని గ్రామ పెద్దలు గుర్తు చేస్తున్నారు. ఆలయం వద్ద వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించేవారని తెలిపారు. ఉగాది తర్వాత వచ్చే మాఘమాసంలో ప్రత్యేకంగా భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకునేవారని పేర్కొన్నారు. ఆ సమయంలో ఆలయం పరిసర ప్రాంతాలు భక్తులతో సందడిగా ఉండేవని చెబుతున్నారు.ఆలయం చుట్టూ బండ్లు తిరిగే సంప్రదాయం కూడా ఉండేదని, దూర ప్రాంతాల నుంచి ప్రజలు ఎద్దుల బండ్లపై వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేవారని పూర్వీకుల కథనాలను గ్రామ పెద్దలు గుర్తుచేస్తున్నారు. అప్పట్లో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని ఉండేదని చెబుతున్నారు. ఇంతటి చరిత్ర, వైభవం ఉన్న ఆలయం నేడు పట్టించుకునే వారు లేక వెలవెలబోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మానేరు డ్యామ్‌తో మారిన పరిస్థితులు

మానేరు డ్యామ్ నిర్మాణానికి ముందు ఈ ఆలయం చుట్టుపక్కల ప్రాంతాల్లో యాస్వాడ, పంతుల కొండాపురం, సంగెం, పోతుగంటి, గాదర్లపల్లె తదితర గ్రామాలు ఉండేవని స్థానికులు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు నిత్యం ఆలయాన్ని సందర్శించేవారని, పండుగలు, శుభకార్యాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చేవారని పేర్కొన్నారు.అయితే మానేరు డ్యామ్ నిర్మాణం తర్వాత ఆయా గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడంతో ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా తగ్గిపోయిందని చెబుతున్నారు. గతంలో నిత్యం భక్తులతో కళకళలాడిన ఆలయం రాకపోకలు తగ్గడంతో క్రమంగా నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు పేర్కొంటున్నారు. అప్పటి నుంచి ఆలయ అభివృద్ధి, నిర్వహణపై ప్రత్యేక దృష్టి లేకపోవడంతో పరిస్థితి మరింత దిగజారిందని వాపోతున్నారు.

రోడ్డు లేదు.. విద్యుత్తూ లేదు

ప్రస్తుతం ఆలయానికి వెళ్లేందుకు సరైన రహదారి సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని చెబుతున్నారు. ఆలయానికి విద్యుత్ సౌకర్యం కూడా లేకపోవడంతో రాత్రివేళల్లో భక్తులు వెళ్లే పరిస్థితి లేదని స్థానికులు అంటున్నారు. కనీస మౌలిక వసతులు లేకపోవడంతో ఆలయానికి భక్తుల రాక మరింత తగ్గిపోతోందని పేర్కొంటున్నారు.ఆలయ పరిసరాల్లో పిచ్చిమొక్కలు, గడ్డి ఏపుగా పెరగడంతో ప్రాంగణం పూర్తిగా చిట్టడవిని తలపిస్తోందని భక్తులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేసే వ్యవస్థ లేకపోవడంతో ఆలయ ప్రాంగణం అపరిశుభ్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్య ధూప దీప నైవేద్యాలు సైతం సక్రమంగా జరగకపోవడం భక్తుల్లో ఆందోళన కలిగిస్తోంది.

చరిత్రను కాపాడేదెవరు?

వేల సంవత్సరాల చారిత్రక నేపథ్యం ఉందని చెప్పబడుతున్న ఆలయాన్ని సంరక్షించాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉందని గ్రామస్థులు అంటున్నారు. చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉన్న ఆలయాలు కాలక్రమేణా కనుమరుగుకాకుండా వాటిని గుర్తించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. కనీస సౌకర్యాలు కల్పిస్తే ఈ ప్రాంతానికి భక్తుల రాక పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా భూముల రీ సర్వే ప్రక్రియ

నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలో చెల్లింపులు జరపాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ముత్తారం మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

ముత్తారం, ప్రభాతవార్త: ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా భూముల రీ సర్వే ప్రక్రియను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం ముత్తారం మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విస్తృతంగా పర్యటించారు. పారుపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, ముత్తారం నూతన తహసీల్దార్ కార్యాలయం, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. కేశనపల్లిలో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను పరిశీలించి, సర్వే బృందాలకు రైతులు పూర్తి సహకారం అందించాలని, భూములకు సంబంధించిన వివరాలను అందించి ప్రక్రియ సజావుగా సాగేందుకు తోడ్పడాలని సూచించారు. కేశనపల్లి, పోతారం గ్రామాల్లో సర్వేను త్వరగా పూర్తి చేసి అవసరమైన రైతులకు నోటీసులు జారీ చేయాలని, సర్వారంలో గుర్తించిన పొరపాట్లను సరిచేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. వానాకాలం పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు 7 రకాల సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుందని, దీంతో రైతులకు క్వింటాలుకు సుమారు రూ.2,961 లభిస్తుందని తెలిపారు. ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోకుండా కొనుగోలు కేంద్రాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టి, నిర్దేశిత తేమ శాతం వచ్చిన తర్వాతే కేంద్రాలకు తీసుకురావాలని, నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి చెల్లింపులు సకాలంలో జరిగేలా చూడాలని ఆదేశించారు. నూతన తహసీల్దార్ కార్యాలయంలో అవసరమైన పార్టిషన్, ప్యాచ్‌వర్క్ పనులు త్వరగా పూర్తి చేయాలని, కార్యాలయం ప్రారంభించిన 10 రోజుల తర్వాత తుది బిల్లు చెల్లించనున్నట్లు తెలిపారు. పాత తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని గ్రంథాలయానికి కేటాయించి, మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. పర్యటనలో ముత్తారం తహసీల్దార్ ఆంజనేయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్‌ను పరిశీలించిన బెంగళూరు ప్రతినిధి.. క్రీడాకారులకు అందుతున్న శిక్షణ, సౌకర్యాలపై ఆరా

సుల్తానాబాద్, ప్రభాతవార్త: సుల్తానాబాద్‌లో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్‌ను బెంగళూరుకు చెందిన ప్రతినిధి భువనచంద్ర పరిశీలించారు.ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా సెంటర్‌ను సందర్శించి అక్కడ క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, క్రీడా సదుపాయాలు, నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు అందిస్తున్న శిక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దడంలో ఖేలో ఇండియా కేంద్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా ఖో ఖో కోచ్, అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, పెద్దపల్లి జిల్లా టగ్ ఆఫ్ వార్ జనరల్ సెక్రటరీ ఆలేటి సంపత్ కుమార్, పీఈటీ అజ్జు, దొడ్ల దేవేందర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.





భారత్ సమ్మిట్‌లో విదేశీ ప్రతినిధి జియాకోమో ఫిలిటెక్ వ్యాఖ్యలపై కరీంనగర్ బీజేపీ ఆగ్రహం

కరీంనగర్ పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు.

జియాకోమో ఫిలిటెక్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం.

కరీంనగర్,ప్రభాతవార్త : హైదరాబాద్‌లో జరిగిన భారత్ సమ్మిట్ 2026లో(విదేశీ రాజకీయ ప్రతినిధి) పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్స్ సెక్రటరీ జనరల్ జీయాకోమో ఫిలిటెక్ చేసిన రాజకీయ ప్రసంగంపై భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ తీవ్ర అభ్యంతరం చేస్తూ ,విదేశీ ప్రతినిధిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా భారత్ సమ్మిట్ లో ఇటలీ విదేశీ ప్రతినిధి జియాకోమో ఫిలిటెక్ ప్రసంగిస్తూ బహిరంగంగా "ఓట్ చోర్, గద్దీ చోడ్" అనే రాజకీయ నినాదాన్ని లేవనెత్తి, దానిని ఇంగ్లీషులో "ఓటు దొంగ, నీ సీటును వదిలి వెళ్ళు" అని అనువదించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.భారత భూభాగంలో జరిగిన కార్యక్రమంలో విదేశీ రాజకీయ సంస్థకు చెందిన సీనియర్ బాధ్యుడు భారత దేశ అంతర్గత రాజకీయ చర్చల్లో జోక్యం చేసుకోవడంపై సరికాదని, జియాకోమో ఫిలిటెక్ కాన్ఫరెన్స్ వీసా, బిజినెస్ వీసా, టూరిస్ట్ వీసానా లేదా ఏ ఇతర కేటగిరీ వీసాపై భారత్‌లోకి ప్రవేశించారనేది నిగ్గుతేల్చాలని కోరారు. సమ్మిట్‌లో ఆయన చేపట్టిన రాజకీయ కార్యకలాపాలు ఆ వీసా నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అని తేలాలని డిమాండ్ చేశారు. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025 కింద వీసా నిబంధనలు, ఇమ్మిగ్రేషన్ చట్టాల ఉల్లంఘనపై విచారణ జరిపి, ఈ కార్యకలాపాలను ఉద్దేశపూర్వకంగా ప్రేరేపించిన, కుట్ర పన్నిన లేదా సహకరించిన సదస్సు నిర్వాహకులు, స్పాన్సర్లు, సమన్వయకర్తలు బాధ్యులపై తగిన చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిని కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా ప్రధాన కార్యదర్శులు. ఉపాధ్యక్షులు, బిజెపి కిసాన్ మోర్చా,బీజేవైఎం , ఎస్టి , మైనార్టీ మోర్చా అధ్యక్షులు,సోషల్ మీడియా కన్వీనర్ తదితరులు ఉన్నారు.

రామగిరి ఖిల్లాను సందర్శించిన సినీ హీరో అక్కినేని నాగచైతన్య

షూటింగ్ లొకేషన్ పరిశీలన కోసమే ఖిల్లాకు వచ్చినట్లు సమాచారం

రామగిరి ప్రభాతవార్త పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట శివారులోని చారిత్రక రామగిరి ఖిల్లాను ప్రముఖ సినీ హీరో అక్కినేని నాగచైతన్య మంగళవారం సందర్శించారు. ముందుగా బేగంపేట గ్రామం నుంచి ఖిల్లాపైకి చేరుకున్న ఆయ నఅక్కడి చారిత్రక కట్టడాలు, బురుజులు, కోటలను ఆసక్తిగా పరిశీలించారు. ఓ సినిమా చిత్రీకరణ కు అనువైన ప్రదేశాల పరిశీలన లో భాగంగానే ఆయ నఖిల్లాను సందర్శించినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతుంది ఖిల్లాపై చారిత్రక నేపథ్యం ప్రకృతి అందాలు కొండలు పురాతన కట్టడాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన రామగిరి ఖిల్లా సినీ చిత్రకరణకు అనువైన ప్రదేశంగా నిలుస్తుంది ఖిల్లాను ప్రముఖ హీరో నాగచైతన్య సందర్శన వార్తతో స్థానికంగా ఆసక్తి నెలకొంది. అనంతరం ఖిల్లాపైకి చేరుకున్న మార్గం గుండానే తిరిగి కిందకు చేరుకొని, బేగంపేట నుంచి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. విశ్వసనీయ సమాచారం మేరకు రామగిరి ఖిల్లాలో సినిమా షూటింగ్ నిర్వహించే ఉద్దేశంతో లొకేషన్‌ను పరిశీలించేందుకు నాగచైతన్య వచ్చినట్లు తెలిసింది.ఈ పర్యటనలో ఆయన వెంట మాజీ సైనికుడు మహిపాల్ రెడ్డి స్థానికులు జంగపల్లి సత్యం, శనిగరం రమేష్ తదితరులు ఉన్నారు.



మెట్‌పల్లిలో రాజకీయ ఉద్రిక్తత.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి కాంగ్రెస్ పిలుపు.. ఇరువర్గాల మధ్య పరస్పర దాడులు

కాంగ్రెస్ నేత కృష్ణారావును అడ్డుకున్న పోలీసులు..

పట్టణాధ్యక్షుడు తో సహా పలువురు కార్యకర్తల అదుపులోకి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల వినియోగంపై నెలకొన్న వివాదం మంగళవారం రాజకీయ ఘర్షణకు దారితీసింది. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ కార్మికులను వ్యక్తిగత పనులకు వినియోగించుకుంటున్నారంటూ కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తూ ఆయన నివాసం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు పరస్పరం దాడులకు దిగడంతో పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే నివాసం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా, బీఆర్ఎస్ కార్యకర్తలు అక్కడికి చేరుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం ఘర్షణకు దారితీసి పరస్పరం దాడులు చేసుకున్నట్లు సమాచారం.కృష్ణారావును అడ్డుకున్న పోలీసులుఎమ్మెల్యే ఇంటి ముట్టడి నేపథ్యంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మెట్‌పల్లిలోని జువ్వాడి భవన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే నివాసానికి వెళ్లకుండా పోలీసులు భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి ఆయనను అడ్డుకున్నారు. ముట్టడికి బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తలను సైతం పోలీసులు నిలువరించారు. ఉదయం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్‌తో పాటు పలువురు అనుచరులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిసింది.కోరుట్ల ఎమ్మెల్యే నివాసానికి భారీగా చేరుకున్న బీఆర్ఎస్



శ్రేణులుమరోవైపు ఎమ్మెల్యే సంజయ్ నివాసానికి భారీగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు చేరుకోవడంతో అక్కడ కూడా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు.మున్సిపల్ కార్మికుల వివాదానికి ముగింపు ఎప్పుడు..?ఎమ్మెల్యే నివాసంలో మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారంటూ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు, నిరసనలు, ఫిర్యాదులు, వినతులతో ఈ వివాదం రోజురోజుకూ రాజకీయంగా చర్చనీయాంశంగా మారుతోంది. ఈ అంశంపై ఇరుపార్టీల మధ్య నెలకొన్న వివాదానికి ఎప్పుడు తెరపడుతుందన్న ప్రశ్నలు పట్టణంలో వినిపిస్తున్నాయి.ఈ వివాదం కొనసాగితే పట్టణంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ జోక్యం చేసుకొని వివాదంపై స్పష్టతనిస్తూ, సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు వర్షకొండ విద్యార్థి ఎంపిక

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త



:జగిత్యాల జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో కబడ్డీ విభాగంలో ప్రతిభ కనబరిచిన ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నారె సాయికుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. జగిత్యాల జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైన సాయికుమార్ రేపు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లిలో జరగనున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థి నారె సాయికుమార్‌తో పాటు క్రీడల్లో శిక్షణ అందించిన ఫిజికల్ డైరెక్టర్ పి. అనితను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, త్రినాథ్, స్వామి, మాధురి, సుజాత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

పుష్కరాల పార్కింగ్ స్థలాల పరిశీలన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



వచ్చే సంవత్సరం గోదావరి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగాఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో భక్తుల వాహనాల పార్కింగ్, వీఐపీ పార్కింగ్ స్థలాలను తహసీల్దార్ వరప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరి నది సమీపంలో రైతులకు చెందిన సుమారు 60 ఎకరాల భూమిని లీజుకు తీసుకొని పుష్కరాలకు వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్‌కు వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో పార్కింగ్ ఏర్పాట్లు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రేవంత్, గంగామాత ఆలయ చైర్మన్ నామపల్లి రాజుకుమార్, కారోబార్ రతన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలోగల ప్రాథమిక పాఠశాల, ఎర్దండి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల, ఇబ్రహీంపట్నం వడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాలలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. రాజన్న సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేయాలనే లక్ష ్యంతో ప్రాథమిక తరగతుల్లో ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థుల చదవడం, రాయడం తదితర ప్రాథమిక అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయడానికి ప్రతినెలా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల సామర్థ్యాలకు సంబంధించిన వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ రవీందర్‌తో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో యూనియన్ బ్యాంక్ నూతన ప్రాంగణం ప్రారంభం

రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ లింబాద్రి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

:మెట్‌పల్లిపట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ పునరుద్ధరించిన నూతన ప్రాంగణ ప్రారంభోత్స వం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారాపు లింబాద్రి హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన శాఖను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీజీఎం, జెడ్‌హెచ్ ఎం. రవీంద్రబాబు, నిజామాబాద్ డీజీఎం, ఆర్‌హెచ్ కె. అరుణ సవిత, స్థానిక కౌన్సిలర్ బొడ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ.2 కోట్ల చెక్కును బ్యాంకు అధికారులతో కలిసి చైర్మన్ లింబాద్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు, మహిళలు పెద్ద



వెల్లుల్ల ఎల్లమ్మ హుండీ లెక్కింపు



మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని వెల్లుల్ల గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గల ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం ఒక్కరోజు హుండీ ఆదాయం రూ.28842/లు సమకూరినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి సంగేము సురేందర్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా వివిధ సేవ టికెట్స్ ద్వారా రూ.23450/లు,అమ్మవారి హుండీ ఆదాయము రూ.5392/లు సమకూరినట్లు తెలిపారు.అలాగే అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం కోసం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,బోనాల మొక్కులు చెల్లించుకున్నారు.ఈకార్యక్రమంలో వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ స్టాఫ్ కల్వకుంట్ల అనిల్ రావు,కూకట్ల రాజేందర్,గుంటుక శివ కేశవ్,దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి,ధర్మకర్తలు బావు శంకర్ గౌడ్,దండే గంగాధర్,ఆత్రం ధనుంజయ్,మ్యాత శారద, తదితరులు పాల్గొన్నారు.

ఆర్.టీ.సీ బస్సు రాక కోసం రహదారి పరిశుభ్రత పనులు ప్రారంభం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రం లోని నల్ల (బొంబాయి)పోచమ్మ ఆలయం నుంచి గుండంపల్లి రహదారిపై గ్రామ సరిహద్దు వరకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్ల తొలగింపు పనులను మంగళవారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష ్మణ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష ్మణ్ మాట్లాడుతూ ఆర్.టీ.సీ బస్సు కోరుట్ల నుండి గుండంపల్లి ద్వారా మల్లాపూర్ నుండి ఖానాపూర్ వరకు ప్రారంభించనున్న నేపథ్యంలో రహదారిని శుభ్రపరిచి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి,పాలకవర్గ సభ్యులు కొంపెల్లి రాకేష్, ముష్కరి రమేష్,ముత్యాల గంగారాజం,అల్లె చంద్రయ్య, కదుర్ల రాజేందర్,మొరపు గంగా రాజం, పొచంపల్లి బుచ్చిరమేష్, ముష్కరి సురేందర్,రాజ్ కుమార్ ,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి (ఏ. వీ. ఆర్)గ్రామస్థులు పాల్గొన్నారు.

విలేకరిని పరామర్శించిన విజయ్ ఆజాద్.

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త



:జగిత్యాల జిల్లా మెట్‌పల్లి దిశ రిపోర్టర్ లింగారెడ్డి సతీమణి లావణ్యకు ఈ నెల 6న శస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలుసుకు మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జ్యోతక్క ల కుమారుడు టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మంగళవారం లింగారెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఖాళీద్,సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమండ్లు,అడ్వకేట్ సురభి అశోక్,టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కోటగిరి దశరథం తదితరులు పరామర్శించారు.

నిద్రమత్తు వీడండి.. నాలాల కబ్జాలపై కొరడా ఝుళిపించండి

చెరువు నాలాలను మింగేస్తుంటే ఏం చేస్తున్నారు? మున్సిపల్ కార్యాలయం ముట్టడి

అధికారుల అలసత్వానికి చెక్.. ఆక్రమణలపై కదం తొక్కిన బాధితులు

సిరిసిల్ల అర్బన్, ప్రభాత వార్త:

సిరిసిల్ల పట్టణంలోని కొత్తచెరువు నాలాల కబ్జాలను తక్షణమే తొలగించి, పూడిక తీయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎఫ్‌టీయూ (న్యూ) ఆధ్వర్యంలో బాధితులు మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా బాధితులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టీయూ (న్యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ... కబ్జాదారుల చెరలో చిక్కిన నాలాల సర్వే నంబర్లను గుర్తించి పూర్వపు స్వరూపాన్ని పునరుద్ధరించాలన్నారు. సర్వే నంబర్ 39లో రహదారిని నిర్మించి శాంతినగర్, శ్రీనగర్ కాలనీవాసుల ముంపు కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. గతంలో ఎమ్మెల్యే కేటీఆర్



తాత్కాలిక కచ్చా కాలువ తవ్వించడంతో సమస్య మరింత జటిలమైందని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ మౌనవ్రతం వహిస్తుండగా, భాజపా దిష్టిబొమ్మల దహనాలతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి కబ్జాలపై చర్యలు తీసుకోకపోతే, త్వరలోనే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో నాయకులు కొండా శ్యామ్, ఆకన సత్తయ్య, గుజ్జ దేవదాస్, పంతం సుజాత, తడిగొప్పుల వజ్రవ్వ, గడదాసు లత, సోమిరెడ్డి సుజాతలతో పాటు సుమారు వంద మందికి పైగా మహిళలు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ, విదేశీ నేతపై క్రిమినల్ కేసులు పెట్టాలి: బీజేపీ

విదేశీ ప్రతినిధి వీసా నిబంధనలపై విచారణ జరపాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త :

హైదరాబాద్‌లో జరిగిన భారత్ సమ్మిట్ 2026 వేదికగా భారత రాజ్యాంగ సంస్థలను అవమానించారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్స్ సెక్రటరీ జనరల్ ఇటలీకి చెందిన జియాకోమో ఫిలిబెక్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి ఆయన జిల్లా ఎస్పీ మహేష్ బిగిత్‌కు మంగళవారం అధికారికంగా ఫిర్యాదు అందజేశారు.అనంతరం రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ విదేశీ ప్రతినిధులను ఆహ్వానించి దేశ అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకునేలా రాహుల్ గాంధీ వేదిక కల్పించారని ఆరోపించారు. సదస్సులో జియాకోమో ఫిలిబెక్ వోట్ హోర్ గద్దీ ఛోడ్ అంటూ నినాదాలు చేయడం భారత ప్రజాస్వామ్య వ్యవస్థను, ఎన్నికల ప్రక్రియను



ప్రశ్నించడమేనని అన్నారు. ఫిలిబెక్ వీసా, ఇమ్మిగ్రేషన్ నిబంధనల ఉల్లంఘనతో పాటు సదస్సు నిర్వాహకుల పాత్రపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజాసింగ్, వివిధ మోర్చాల నాయకులు కిరణ్ నాయక్, షేక్ సాబీర్, డాక్టర్ సత్యనారాయణ, వంతడుపుల సుధాకర్, గజ బింకర్ చందు, ప్రకాష్, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పోషకాహార లోపాన్ని అధిగమించడంలో అంగన్వాడీలదే కీలకపాత్ర

ప్రత్యేక అధికారి రామకృష్ణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని గాలిపల్లి, కేశన్నపల్లె గ్రామాల్లో మంగళవారం అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పది నిమిషాల కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా పోషకాహారం ప్రాముఖ్యత ,పోషకాహార లోపం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు,వాటిని అధిగమించడంలో అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలపై తల్లులకు,పిల్లలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రామకృష్ణ మాట్లాడుతూ. .చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతోఅవసరమని పేర్కొన్నారు. గర్భిణులు ,బాలింతలు,చిన్నారులు తప్పనిసరిగా సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు.పోషకాహార లోపం కారణంగా పిల్లల్లోఎదుగుదల మందగించడం,రక్తహీనత,రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.వీటిని నివారించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం,ఆరోగ్య సేవలు,అవగాహన కార్యక్రమాలు అందిస్తోందని వివరించారు.తల్లులు పిల్లల ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ



చూపాలని,స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు ,పప్పుధాన్యాలు ,చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు.పిల్లల బరువు,ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పోషకాహార లోపం ఉన్నవారిని గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ,గ్రామ సర్పంచులు బద్దం శేఖర్ రెడ్డి,పోతరాజు చంటి, వైద్యాధికారి ప్రేమ్ చంద్ ,అంగన్వాడీ సూపర్‌వైజర్లు చంద్రకళ,వీణ ,పంచాయతీ కార్యదర్శులు ,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

మత్తుకు దూరం.. సైబర్ నేరాలపై అప్రమత్తం

తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతూ ఉత్తమ వైద్యులుగా ఎదగాలి

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

వైద్య కళాశాల సదస్సులో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:డిజిటల్ యుగంలో విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, ర్యాగింగ్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో ఉత్తమ వైద్యులుగా ఎదగాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, బ్యాంక్ సమాచారం, ఓటీపీలు పంచుకోవద్దన్నారు. నకిలీ ఉద్యోగాలు, ఆన్‌లైన్ గేమింగ్, డిజిటల్ అరెస్ట్ పేరిట జరిగే మోసాల పట్ల జాగ్రత్త వహించాలని, సైబర్ వలలో చిక్కితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని చెప్పారు.కళాశాల ఆవరణలో సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా స్నేహపూర్వకంగా మెదలాలని ఎస్పీ హితవు పలికారు. ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, బాధితులు నిర్భయంగా యాంటీ ర్యాగింగ్ కమిటీని ఆశ్రయించాలని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల నడవడికను నిరంతరం పర్యవేక్షి ంచాలన్నారు. తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర



వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం (హెల్మెట్) ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయొద్దని సూచించారు. విద్యార్థినులు వేధింపులకు గురైతే వెంటనే జిల్లా షీ టీం నంబర్ (87126 56425) కు సమాచారం అందించాలన్నారు. అనంతరం మత్తు పదార్థాల అనర్థాలపై విద్యార్థులు ప్రదర్శించిన లఘు నాటిక (స్కిట్) ఆకట్టుకుంది. ఎస్పీ విద్యార్థులతో కలిసి డ్రగ్స్, ర్యాగింగ్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, పట్టణ సీఐ శ్రీనివాస్, సైబర్ ఆర్ఎస్ఐ జునైద్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

కాంగ్రెస్ పార్టీకి మాజీ జెడ్పీటీసీ రాజీనామా.

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



.రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీలో కీలక నేతలుగా ఉన్న సిరిసిల్ల,తంగళ్ళపల్లి మాజీ జెడ్పీటీసీ పూర్మాని మంజుల రామ్ లింగారెడ్డి పార్టీకి రాజీనామా చేశారు.కాంగ్రెస్ పార్టీతో పాటు పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు.ఈ మేరకు తమ రాజీనామా పత్రాన్ని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారికి పంపించారు.గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నామని,అయితే ప్రస్తుత అనివార్య, వ్యక్తిగత కారణాల దృష్ట్యా పార్టీని వీడాలని నిర్ణయించుకున్నట్లు వారు తమ లేఖలో పేర్కొన్నారు.ఇంతకాలం పార్టీలో తమకు అండగా నిలిచి,సహకరించిన పార్టీ పెద్దలకు,నాయకులకు మరియు కార్యకర్తలందరికీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

యాసంగిలో ఆరుతడి పంటలు సాగు చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



యాసంగి సాగులో ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంపై పడే ప్రభావాలను దృష్టిలోఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ సూచించారు.మంగళవారం గాలిపల్లి రైతు వేదికలో గ్రామ సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో నీటి లభ్యత తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని వరి సాగుకు బదులుగా తక్కువ నీరు అవసరమయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.పంటల ఎంపికలో వాతావరణ పరిస్థితులు,నీటి వనరులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.కేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి,సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని సూచించారు.తద్వారా భూసారాన్ని,నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకొని సాగు ఖర్చులు తగ్గించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాచకట్ల సురేష్,ఎంపీడీవో శశికళ,ఎంపీఓ వజీర్ అహ్మద్,పశువైద్యాధికారి ఇందిర,ఏవో ప్రవీణ్,ఏపీఎం కుమారస్వామి,ఏఈవో అర్చన,పంచాయతీ కార్యదర్శి అనిల్,విద్యుత్ లైన్‌మెన్ శ్రీనివాస్,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌కు భారీగా తరలిరండి

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం

సిరిసిల్ల, అర్బన్ ప్రభాత వార్త :



ఈ నెల 29న కరీంనగర్‌లో జరిగే 'దీక్షా దివస్' కార్యక్రమానికి సిరిసిల్ల నియోజకవర్గం నుండి తెలంగాణ వాదులు, బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని మాజీ మంత్రి ఎల్. రమణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక తెలంగాణ భవన్‌లో జరిగిన నియోజకవర్గ సమావేశంలో ఆయనతో పాటు కొండూరి రవీందర్ రావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడారు.కార్యక్రమంలో తుల ఉమ, గూడూరి ప్రవీణ్, న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిందం చక్రపాణి, గుజ్జుల రాజిరెడ్డి, పాపగారి వెంకటస్వామి గౌడ్, బొంపల్లి సురేందర్ రావు, గజబింకార్ రాజన్న, వర్ష కృష్ణహరిలతో పాటు కౌన్సిలర్లు, సెస్ డైరెక్టర్లు, ప్యాక్స్ చైర్మన్లు, సర్పంచులు, ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి పొదుపుతోనే భవిష్యత్తుకు భరోసా

తక్కువ నీటితో పండే పంటల వైపు మొగ్గ చూపాలి

జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాస్కర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు రైతులు,ప్రజలు ఎల్లప్పుడూ జాగరూకతతో ఉండాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి డి.భాస్కర్ పిలుపునిచ్చారు. జగిత్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లక్ష్మీపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శీతాకాల శిబిరంలో భాగంగా మంగళవారం ఎల్‌నినోపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాధారణం కంటే 12 శాతం తక్కువ వర్షపాతం నమోదైనందున రైతులు ప్రత్యామ్నాయ సాగుపై దృష్టి సారించాలన్నారు. తక్కువ నీటితో సాగయ్యే కూరగాయలు, నువ్వులు, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కురిసిన ప్రతి నీటి చుక్కను వృథా చేయకుండా ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా సంరక్షించుకోవాలని కోరారు.అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లకార్డులు,నినాదాలతో గ్రామ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి, పంట పొలాలను సందర్శించి ఆరుతడి పంటల ఆవశ్యకతను రైతులకు వివరించారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులు తమ ఆటపాటలతో గ్రామస్థుల్లో చైతన్యం రగిలించారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది చిలకమర్రి మదన్ మోహన్ పాల్గొని మహిళలు,యువతులకు చట్టపరమైన హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు.యువత సోషల్ మీడియాను కేవలం ఉపయోగకరమైన అంశాల కోసమే వినియోగించుకోవాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం యోగా గురువు బండ్ల భాస్కర్ వాలంటీర్లకు వివిధ యోగాసనాలలో శిక్షణ ఇచ్చి, నిత్యజీవితంలో యోగా ప్రాధాన్యతను, ఆరోగ్యకరమైన జీవనశైలికి అది అందించే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల కవిత స్వామిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొట్టాల తిరుపతిరెడ్డి,ఉపసర్పంచ్ ఎడమల సత్తిరెడ్డి, ఏడీఏ తిరుపతి నాయక్,ఏఈఓ హరీష్, అధ్యాపకులు సునిత,సుమేరా,జమీల్,ఫర్వేజ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై శిక్షణ

జిల్లాలో 2,83,453 కుటుంబాల నమోదు లక్ష్యం..

481 ప్రత్యేక శిబిరాల ఏర్పాటు అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు సంబంధించి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల వివరాల సేకరణ, అర్హతల పరిశీలన, డేటా ఎంట్రీ, శాఖల మధ్య సమన్వయంపై అదనపు కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ మాట్లాడుతూసామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల గణన సర్వే. (ఎస్ ఇ ఇ ఈ పి ఎ సి) సర్వే ప్రకారం జగిత్యాల జిల్లాలోని 20 మండలాలు, 5 మున్సిపాలిటీల పరిధిలో 2,83,453 కుటుంబాలను పథకంలో నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం 385 గ్రామ పంచాయతీల్లో 385 కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో 96 కేంద్రాలు కలిపి మొత్తం 481 ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కుటుంబంలో ప్రధాన సంపాదనపరులుగా ఉండి 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ పథకానికి అర్హులని, బీమా పొందిన వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే వారి నామినీకి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. ఆహార భద్రత కార్డు ఉన్నవారితో పాటు, రేషన్ కార్డు లేని అర్హులు కూడా ఆధార్ ఆధారంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర జిల్లాల రేషన్ కార్డులు కలిగిన వారు కూడా సైతం సమీప శిబిరాల్లో నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నామినీగా 18 ఏళ్ల నిండిన కుటుంబ సభ్యుడిని, పిల్లలు మైనర్లుగా ఉన్న సందర్భంలో అపాయింటీ వివరాలను నమోదు చేయాలని సూచించారు.ప్రతి కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్, పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు అధికారి అందుబాటులో ఉండాలని, ప్రజలకు సహాయంగా హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులకు కూర్చునే వసతి, తాగునీరు, విద్యుత్ బ్యాకప్ కల్పించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ నోడల్ అధికారిగా ప్రతిరోజూ సాయంత్రం గంటలకు నమోదు పురోగతిపై సమీక్ష నిర్వహిస్తారని, మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో డప్పు చాటింపు, పట్టణాల్లో కేబుల్ నెట్‌వర్క్ ద్వారా పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.నవంబర్ 19 తేది నాడు ప్రతి గ్రామంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అదే రోజు కనీసం 56 బీమా సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబ ఆదేశించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సిపివో సత్యం గౌడ్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



అప్పుల బాధతో టైలర్ ఆత్మహత్య

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.. జగిత్యాల పట్టణంలోని తీన్ ఖని చౌరస్తా వద్ద విషాదం చోటుచేసుకుంది. గత 20 ఏళ్లుగా టైలరింగ్ వృత్తి చేస్తున్న శంకర్ వ్యాపారం లేక అప్పుల భారం పెరగడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సూసైడ్ నోట్‌లో ఆర్థిక ఇబ్బందులను పేర్కొన్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వంట మనుషుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి మోడల్ హాస్టల్‌లో వంట చేయడానికి మహిళా వంట మనుషులు కావలెనని మండల విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉద్యోగానికి 21 నుండి 45 సంవత్సరాల లోపు వయస్సు గల మహిళలు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు 6,500 రూపాయల వేతనంతో పాటు, హాస్టల్‌లోనే ఉండి పనిచేసే వారికి ఉచిత భోజనం,వసతి సౌకర్యం కల్పించబడుతుందని ఆసక్తి,అర్హత గల మహిళలు పూర్తి వివరాల కోసం 9505880239 నంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని మండల విద్యాధికారి కోరారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికి ఆరు రోజుల జైలు శిక్ష

డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే వారిపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వేర్వేరు కేసులకు సంబంధించి ఇద్దరు వ్యక్తులకు న్యాయస్థానం ఆరు రోజుల జైలు శిక్ష విధించింది.వివరాల్లోకి వెళితే, జగిత్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో అహ్మద్ వాజిద్ ఖాన్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతనికి నిర్వహించిన బ్రీత్ అనలైజర్ పరీక్షలో 171 ఎం జి ఆల్కహాల్ రీడింగ్ నమోదైంది.అదేవిధంగా, రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన నరవేణి శ్రీనివాస్ కూడా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు.అతనికి నిర్వహించిన బ్రీత్ అనలైజర్ పరీక్షలో 307 ఎం జి ఆల్కహాల్ రీడింగ్ నమోదైంది. ఈ రెండు వేర్వేరు కేసుల్లో న్యాయస్థానం ఇరువురికి ఆరు రోజుల చొప్పున జైలు శిక్ష విధించింది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని సూచించారు.

రిజర్వ్ సెన్సెస్ సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి..ఎస్ టి యు జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా: ఇటీవల జనాభా గణన ఫేస్ వన్ హౌస్ లిస్టింగ్ మరియు హౌస్ సెన్సెస్ కార్యక్రమాల్లో పాల్గొన్న రిజర్వు సిబ్బందికి వెంటనే డ్యూటీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఎస్ టి యు నాయకులు కోరారు. ఈ మేరకు స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా శాఖ అధ్యక్షులు బైరం హరికిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ తిరుపతి చారి మంగళవారం కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. సెన్సెస్ నియామక పత్రం పొంది , శిక్షణ పూర్తి చేసుకొని తీసుకొని హెడ్ క్వార్టర్ వదలకుండా తేదీ 11 .05 .2026 నుండి 09.06 2026 వరకు అందుబాటులో ఉన్నందున విధుల్లో ఉన్నట్టుగా భావించి డ్యూటీ సర్టిఫికెట్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు....

జగిత్యాల వార్త



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై సర్పంచ్‌లకు అవగాహన..

బీర్పూర్, ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రైతు వేదికలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై సర్పంచ్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి రామచందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పథకం ఉద్దేశాలు, ప్రయోజనాలు మరియు క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన విధానంపై సర్పంచ్‌లకు వివరించారు. గ్రామంలోని అర్హులైన కుటుంబాలకు పథకం గురించి పూర్తిగా అవగాహన కల్పించి, వారందరికీ బీమా రక్షణ కల్పించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. మరోవైపు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నేటి నుండి సర్పంచ్‌ల అధ్యక్షతన చేయూత కొత్త పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ అవగాహన కార్యక్రమంలో బీర్పూర్ ఎంపీడీఓ భీమేష్, తహసీల్దార్ సుజాత, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ రావులతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎల్లమట్ల హరీష్, సుశిన్ సృజన, రంగు లక్ష్మణ్, పూడూరు శ్రీలత రాజ్ కుమార్, సిపతి స్వాతి రమేష్, చల్లా వినోద లక్ష్మణ్, చిక్రం మారుతి, తోడుసం ఇశ్రు, తోట శ్రీనివాస్, బనక సతీష్, పూరుక దీపకల్పన రామచందర్, బోడ సాగర్, మసీదు తిరుపతి, నర్సయ్య, కోనపల్లి శేఖర్ అధికారులు పాల్గొన్నారు.

కన్నతల్లిని హింసిస్తున్న కొడుకు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వడ్లకొండ హన్మవ్వ (80)అనే అనారోగ్యంతో భాద పడుతున్న వృద్ధ తల్లిని పెద్ద కొడుకు రవి పోషణ, వైద్య ఖర్చులు పెట్టకపోగా మరణించిన భర్త పేరిట ఉన్న పట్టా భూములను తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని ప్రతి రోజు కొడుతూ రిజిస్ట్రేషన్ చేయక పొతే చంపుతానని హింసలకు గురిచేస్తున్నాడని జగిత్యాల జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది..కాగా ఆ వృద్ధురాలు మంగళవారం సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులతో వెళ్లి ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఆ వృద్ధ తల్లి సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో తన గోడు విలేకరులకు వినిపించారు.తన భర్త,చిన్న కొడుకు మరణించగా పెద్ద కొడుకు రవి కి గతం లోనే 015 గుంటలు పట్టా చేశానని, అనారోగ్యం తో భాద పడుతున్న నాకు పోషణ, వైద్య ఖర్చులు పెట్టక పోగా, నా భర్త పేరిట ఉన్న 20 గుంటల పట్టా భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని ప్రతి రోజు కొడుతూ చంపుతానని హింసలకు గురి చేస్తున్నాడని నాకు నా కొడుకు తో ప్రాణ భయం ఉందని, పెద్ద కొడుకు పై తగు చర్యలు తీసుకొని, నా భర్త పేరిట ఉన్న భూమిని గొల్ల పల్లి తహసీల్దార్ చేత వెంటనే నా పేరిట పట్టా చేయించాలని ఆర్డీవో ను కోరగా తగు చర్యలు తీసుకుంటామని, పోషణ, వైద్య ఖర్చులు ఇచ్చేలా వృద్ధతల్లి దండ్రుల పోషణ, సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారని, గొల్ల పల్లి పోలీస్ అధికారులు కూడా తనకు వెంటనే రక్షణ కల్పించాలని ఏడుస్తూ కోరింది.ఆ వృద్ధ తల్లి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి ఆశోక్ కుమార్, చట్టం కాన్సిలియేషన్ అధికారులు పి. సి. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాష్ రావు, కరుణ, తదితరులున్నారు.



తీగలగుట్టపల్లిలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రం ప్రారంభం

చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య

.కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త

:రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనులు చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ లోని 2 వ డివిజన్ తీగలగుట్టపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధ్యానం కొలుగోలు కేంద్రం ప్రారంభమైంది. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య ముఖ్య అతిథులుగా హాజరై... రిబ్బన్ కట్ చేసి... ధాన్యం తూకం వేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన మేయర్ కొలగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య రైతులు, సంఘం నాయకులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ధ్యానం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. కొనుగోలు కేంద్రం లో రైతులకు అవసరమైన గన్ని బ్యాగులు, టార్పలిన్లు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. కాంటా వేసిన వెంటనే ధాన్యాన్ని



మిల్లులకు తరలించే విధంగా రవాణా చర్యలు తీస్కువేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు తేమ శాతం లేకుండ ధాన్యం ఆరబెట్టాలని... తేమ శాతం లేకుండా ఉంటేనే సరైన ధర వచ్చే అవకాశం ఉందని సూచించారు. రైతులు కూడ నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వాలు కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని పిలుపు నిచ్చారు. రైతులు ధళారుల మాటలు నమ్మి మోసపోకూడదని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, నగునూరు సర్పంచ్ సాయిళ్ళ శ్రావణిమహేందర్, మాజీ జెడ్పిటిసి కాశెట్టి శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్.

35 మందికి 20 లక్షల విలువగల చెక్కులు పంపిణీ చేసిన సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

. కరీంనగర్,ప్రభాతవార్త

:వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన పేద,మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి(సిఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ముకరంపుర లోని తన కార్యాలయంలో 35 మంది లబ్ధిదారులకు మొత్తం 20 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 3 సంవత్సరాల క్రితం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ఇప్పటి వరకు 3 కోట్ల పైచిలుకు విలువగల చెక్కులు పంపిణీ చేసి ఒక వెయ్యి పైగా కుటుంబాలను ఆదుకున్నామని తెలిపారు.వివిధ అనారోగ్య సమస్యలతో,ప్రాణాంతక



వ్యాధులతో కార్పోరేట్,ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేద,మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బంధువులా అండగా నిలుస్తోందని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,షబానా మహమ్మద్, కుర్ర పోచయ్య,ఎండి షెహన్షా,రమణారెడ్డి,సుదర్శన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు,

మానకొండూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

రికార్డులు, లాకప్, పరిసరాలను పరిశీలించిన సీపీ

బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మానకొండూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ కాపీలు, పెండింగ్ కేసులు, రౌడీ షీటర్ల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ, రిసెప్షన్ కౌంటర్, లాకప్ రూమ్‌లను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితుల సమస్యలను శ్రద్ధగా విని వారికి త్వరితగతిన న్యాయం చేకూర్చాలని సిబ్బందిని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం వహించరాదని, స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్, నిఘా



ఉంచాలని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మానకొండూర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సీఐ) శ్రీలతతో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం

ఓగులాపూర్ గ్రామంలో పోలీస్ అవగాహన ఎస్సై బి జగదీశ్వర్

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓగులాపూర్ గ్రామంలో చిగురుమామిడి ఎస్సై బి జగదీశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ ప్రజలకు నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు మంచి నడవడికతో, క్రమశిక్షణతో జీవించాలని, ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.గ్రామంలోని యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు, మద్యం సేవనానికి దూరంగా ఉండాలని, ఇలాంటి అలవాట్ల వల్ల భవిష్యత్తు నాశనం కావడంతో పాటు కుటుంబాలు కూడా ఇబ్బందులకు గురవుతాయని తెలిపారు.అదేవిధంగా దొంగతనాలు, ఇతర ఆస్తి సంబంధిత నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ ఇళ్లలో ముఖ్యమైన కూడళ్లలో సీసీ



కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాల నియంత్రణకు, నేరస్తులను గుర్తించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం అని నేర రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై పిలుపునిచ్చారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం.

.ప్రభాత వార్త కోనరావుపేట

కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య సింగల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్ అన్నారు సోమవారం మండలంలోని మరిమడ్ల గ్రామంలో సింగల్ విండో కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రైతులు ఈ కార్యక్రమంలో కొలనూరు ఫ్యాక్స్ చైర్మన్ బొమ్మన భాస్కర్ రావు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ పాషా,



మండల అధ్యక్షులు మానుక సత్యం, ఏఎంసీ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు..

ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి.

. డిసెంబర్ 3న, ఎమ్మెల్యే కప్ క్రికెట్ టోర్నమెంట్

నియోజకవర్గం క్రీడాకారులకు ఉచితం

మానకొండూర్, ప్రభాతవార్త :



యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, క్రీడలపై దృష్టి సారించాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే కప్ మానకొండూరు నియోజకవర్గం స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను డిసెంబర్ 3న, తిమ్మాపూర్ మండలం కొత్తపెల్లి క్రికెట్ మైదానంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోనే క్రీడాకారులు క్రికెట్ పోటీలో ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా ఉచితంగా జట్టు పాల్గొనవచ్చని తెలిపారు. నియోజకవర్గంలోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉద్దేశంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు, గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు మంచి వేదికగా కల్పించేలా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని క్రీడాకారులు ఉత్సాహంతో టోర్నమెంట్ లో పాల్గొని ప్రతిభను కనబరచాలని తెలిపారు. ఎమ్మెల్యే కప్ టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు విజేత జట్టుకు రూ. 1 లక్ష రూపాయలు, రన్నర్ కప్ జట్టుకు రూ. 50 వేల రూపాయలను బహుమతిగా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, రామిడి తిరుమల్ రెడ్డి, మర్రి ఓదెలు, కొండ్ర సురేష్, సహదేవ్, బాపూరావు, సూర్య, మానకొండూరు మండల కాంగ్రెస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో జరిగే సీఎం సభను విజయవంతం చేయాలి

సిద్దిపేట సీఎం సభ ఇంచార్జ్ మోహన్ రెడ్డి రామ్ రెడ్డి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సిద్దిపేటలో జరిగే సీఎం సభను విజయవంతం చేయాలని సిద్దిపేట సీఎం సభ ఇన్చార్జ్ మోహన్ రెడ్డి రామ్ రెడ్డి సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఇన్చార్జిలు మోహన్ రెడ్డి రాంరెడ్డి, మానాల మోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు, హోజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేనెల 19న సిద్దిపేటలో జరిగే సీఎం సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజాపాలన ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ,ఇందిరమ్మ బీమా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి బాలరాజు, గాజుల సాగర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు .

50 శాతం ఫిట్ మెంట్ తో పిఆర్సి అమలు చేయాలి

టిపిటిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మర్రి అవినాష్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

;50 శాతం ఫిట్ మెంట్ తో పిఆర్సి అమలు చేయాలనీ టిపిటిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మర్రి అవినాష్ అన్నారు.మంగళవారం జమ్మికుంట మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మర్రి అవినాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు 50 శాతం ఫిట్మెంట్ తోనే పిఆర్సి అమలు చేయాలని పెండింగ్లో ఉన్న డిఏలు మంజూరు చేయాలని ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని సిపిఎస్ ను ఓపిఎస్ గా మార్చాలని కోరారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉద్యోగుల సమస్యలు తొందరగా పరిష్కరించాలని



ఈహెచ్ఎస్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం లోని లోపాలను సవరించి నగదు రహిత చికిత్సను అన్ని కార్పోరేట్ హాస్పిటల్లో చికిత్స అందజేయాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా రిక్రూట్మెంట్ చేసి అన్ని క్యాడర్లలో ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు .జమ్మికుంట మండల టిపిటిఎఫ్ కమిటీని ఎన్నుకున్నారు. జమ్మికుంట మండల టిపిటిఎఫ్ అధ్యక్షులుగా కొండపాక తిరుపతి ప్రధాన కార్యదర్శిగా కోడికూటి తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ సీనియర్ కార్యకర్తలు పాక కుమారస్వామి రామస్వామి బాబన్న సారభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన చేయూత పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు

ఉత్తర్వులను అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

.జమ్మికుంట అభివృద్ధికి ప్రభుత్వం 100 కోట్ల నిధులు కేటాయించాలి

...హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.

..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్లు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు 583, జమ్మికుంట మండల పరిషత్ పరిధిలోని 20 గ్రామాలకు కలిపి మొత్తం 553 నూతన పెన్షన్లు మంజూరు కాగా మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్లో చేయూత నూతన పెన్షన్ల మంజూరు ఉత్తర్వులను లబ్ధిదారులకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి,హుజూరాబాద్ ఆర్డీవో జల కుమారి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)సభాధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు ఒక్కొక్క వార్డు నుంచి ఒక లబ్ధిదారుని చొప్పున మొత్తం 30 మందికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఆర్డీవో జల కుమారి నాయక్, మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ జి. మల్లికార్జున స్వామి,జమ్మికుంట మండల పరిషత్ పరిధిలోని 20



గ్రామాలకు ఒక్కొక్క గ్రామం నుంచి ఒక లబ్ధిదారుని చొప్పున 20 మందికి సంబంధిత గ్రామ సర్పంచులు, ఎంపీడీవో ఆర్. పద్మావతి , ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఆర్డీవో జల కుమారి నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట అభివృద్ధికి ప్రభుత్వం 100 కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే వేసవి కాలం దృష్ట్యా నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పాలకవర్గానికి, అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ (జావిద్), వార్డు కౌన్సిలర్లు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కృషి పట్టుదల ఉంటే పేదరికం చదువుకు అడ్డు కాదు.

.పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదనీ నిరూపించారు.

ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో ముగ్గురు వైద్యులు

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన ఎస్ కే గౌస్ ఆర్థిక ఇబ్బందులు, పేదరికం చదువుకు ఏమాత్రం అడ్డుకాదని నిరూపించారు. హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న గౌస్ సాధారణ ఉద్యోగం చేస్తూ ఎన్నో ఆర్థిక పరిస్థితులను పరిస్థితులను ఎదుర్కొంటూనే తన ముగ్గురు పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారు.ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడిని వైద్యులుగా తయారు చేసి తండ్రిగా తన బాధ్యతను గొప్పగా నిర్వర్తించారు.హోంగార్డు విధుల ద్వారా వచ్చే పరిమిత ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తూ, పిల్లల చదువుకు ఎలాంటి లోటు రాకుండా గౌస్ కష్టపడ్డారు. పిల్లల ఉన్నత చదువుల కోసం ఎన్నో త్యాగాలు చేస్తూ, వారి భవిష్యత్తే లక్ష్యంగా ముందుకు సాగారు. తండ్రి కష్టం, త్యాగం, ప్రోత్సాహానికి పిల్లలు తమ ప్రతిభతో ప్రతిఫలం అందించారు. నేడు ఒకే కుటుంబం నుంచి ముగ్గురు వైద్యులుగా ఎదగడం విశేషం.సంపద ఉంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమనే భావనను పటాపంచలు



చేస్తూ, పట్టుదల, కష్టపడే తత్వం, విద్యపై ఆసక్తి ఉంటే పేదరికాన్ని సైతం అధిగమించవచ్చని ఈ కుటుంబం నిరూపించింది .ఒక సాధారణ హోంగార్డు తన ముగ్గురు పిల్లలను వైద్యులుగా తీర్చిదిద్దడం సమాజానికి స్ఫూర్తిదాయకం. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరమవుతున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు గౌస్ కుటుంబం ఆదర్శంగా నిలుస్తోంది. పిల్లల విజయమే తన జీవితానికి అసలైన సంపదగా భావించే ప్రతి తండ్రికి ఈ కథనం ఒక నిదర్శనం. పోలీస్ శాఖలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఎస్.కె గౌస్ కు ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు. పెద్ద కుమార్తె ఎస్.కె హజారా కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసింది, రెండవ కుమార్తె ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మూడవ సంవత్సరం వైద్య విద్యను అభ్యసిస్తుంది. ఒకే ఒక కుమారుడైన నవాజ్ అలీ కూడా నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అర్హులైన పేదలందరికీ పెన్షన్ అందాలి.

...ఎమ్మెల్యే ఎన్నికల హామీలను అమలుపరచాలి.ఎమ్మెల్యే

వీణవంక, ప్రభాత వార్త:

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం చేయూత భరోసా పెన్షన్ అందాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.మంగళవారం వీణవంక మండలకేంద్రములో నీ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం ద్వారా మంజూరైన చేయూత పెన్షన్ల పంపిణీ పత్రాలను వీణవంక గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన లబ్ధిదారులకు అందించేందుకు ఏర్పాట్లు చెయ్యగా దీనికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన 26 గ్రామాలకు సంబంధించి 561 మందికి సర్పంచులతో కలిసి పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన



లబ్ధిదారులనుద్దేశించి మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి జాప్యం లేకుండా మంజూరీ చేయాలన్నారు. వితంతులు,ఒంటరి మహిళలు ,దివ్యాంగులకు ,వృద్ధులకు పెన్షన్ లు భరోసా నందిస్తాయన్నారు. ఈ కార్య క్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎల్.వెంకటేశ్వర రెడ్డి,జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ మొలుగు దిలీప్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,ఫోరం ప్రధాన కార్యదర్శి జడల శ్రీకాంత్, సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులు వివి ద గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ కొత్త పింఛన్ల మంజూరు

హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది కాంగ్రెస్ అధ్యక్షులు

పరుశురాం రావు, సుంకరి రమేష్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని జమ్మికుంట మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పరుశురాం రావు, సుంకరి రమేష్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 4.63 లక్షల కొత్త పింఛన్లను ఈనెల 19న సిద్దిపేట వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గానికి మొత్తం 3,350 కొత్త పింఛన్లు మంజూరు కాగా, మంగళవారం అధికారుల ద్వారా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో 584 మందికి, మండల పరిధిలో 553 మందికి పింఛన్ మంజూరు పత్రాలు అందజేసినట్లు వివరించారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులకు ఈ కొత్త పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు.

హుజూరాబాద్ వార్త

ప్రభుత్వ మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

సర్పంచుల ఫోరం అధ్యక్షుడు

.వీణవంక, ప్రభాత వార్త:



రైతులంతా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతుదారు పొందాలని గ్రామ సర్పంచ్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ అన్నారు.మంగళవారం వీణవంక మండలము లస్మక్కపల్లి గ్రామములో డి అర్ డి ఎ ద్వారా ఐకెపి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా గ్రేడ్ ఏ ధాన్యం మద్దతు ధర 2461రూపాయల తో పాటు 500ప్రభుత్వ బోనస్ ,దొడ్డు రకానికి 2441 రూపాయలకు విక్రయించి కొనిగోలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ దాసారపు శ్రీనివాస్,మహిళా సంఘాల సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

కేతు బచావో అభియాన్ పై రైతులకు అవగాహన.



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము బొంతుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ బావు సంపత్ అధ్యక్షతన మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యములో కేతు బచావో అభియాన్ పై రైతులకు అవగాహన సదస్సు జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా జమ్మికుంట కెవికె శాస్త్రవేత్త వేణుగోపాల్,వ్యవసాయ అధికారి గణేష్ లు మాట్లాడుతూ రైతులు ఎల్నినో పరిస్థితుల్లో చేపట్టవలసిన చర్యలు,నీరు,పంటల సంరక్షణ , నేల ఆరోగ్యము తో పాటు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వరి పంటలు వేయకూడదని,తక్కువ కాలం పరిమితి తక్కువ నీటి వినియోగం ఉన్న అపరాలు,నూనె దినుసులు,ఇతర ఆరుతడి పంటలను సాగుచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి లక్ష్మి ప్రసూన,వార్డు సభ్యులు భావు శంకర్,కర్ర మంజుల,రైతులు పాల్గొన్నారు.

కెప్టెన్ లక్ష్మీ కాంతారావు జన్మదిన వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త



:మంగళవారం మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు హుజురాబాద్ పట్టణంలోని హుజురాబాద్ క్లబ్ లో కార్యవర్గం, సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ క్లబ్ సభ్యులు శ్రీరాం రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. కెప్టెన్ లక్ష్మీ కాంతారావు మరిన్ని జన్మదినాలు జరుపుకొని ఆరోగ్యంగా జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కట్కూరి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు పుల్లూరి ప్రభాకర్ రావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కార్యదర్శి శ్రీనివాస రావు, కోశాధికారి శివనాధుని వేణు గోపాల్, ఈసి సభ్యులు గడ్డం ధర్మారెడ్డి, గర్రెపల్లి శ్రీనివాస్, గోలి సురేష్, మాగంటి శ్రీధర్, న్యాయవాది కంకణాల భగవాన్ రెడ్డి, విజయ రెడ్డి, ఆర్కే రమేష్, బత్తుల సమ్మయ్య, పత్తి రామ్ రెడ్డి,

కార్మిక హక్కుల కోసం సింగరేణి పరిరక్షణ యాత్ర!

త్వరలో టీజీబీకేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణ

గుర్తింపు సంఘాల వైఫల్యంతో హక్కులకు విఘాతమంటూ మిర్యాల రాజిరెడ్డి విమర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి సంస్థను, కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు త్వరలో టీజీబీకేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ యాత్ర చేపట్టనున్నట్లు యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ప్రకటించారు. గోదావరిఖనిలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కేంద్ర కమిటీ సమావేశంలో ఆయన ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. సింగరేణిలో కార్మికుల సమస్యలు పేరుకుపోతున్నా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమవుతున్నాయని రాజిరెడ్డి విమర్శించారు. కనీస పనిముట్లు, రక్షణ పరికరాలు అందక ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కొత్త బొగ్గు గనులు రాకపోవడం, ఉన్న గనులు మూతపడుతుండటం సంస్థ భవిష్యత్తుకు ఆందోళనకరమన్నారు. కార్మికుల సమస్యలపై పోరాటాల ద్వారానే హక్కులు సాధించగలమని, పరిరక్షణ యాత్రలో కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కీలక డిమాండ్లపై తీర్మానాలుసింగరేణికి జెన్‌కో, ట్రాన్స్‌కో నుంచి రావాల్సిన



రూ.60 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని, 12వ వేజ్‌బోర్డు కమిటీని ఏర్పాటు చేసి ఒప్పందం జరిగే వరకు 40 శాతం ఐఆర్ చెల్లించాలని తీర్మానించారు. వేలంతో సంబంధం లేకుండా నేరుగా బొగ్గు గనులు కేటాయించాలని, కార్మికులకు 250 గజాల స్థలం, రూ.20 లక్షల వడ్డీలేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ డిపెండెంట్ నియామకాలు, ప్రమోషన్లు, మెడికల్ బోర్డు సమస్యలు పరిష్కరించాలని, డిస్మిస్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఆసుపత్రులు, కార్మికవాడల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని తీర్మానించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శులు కాపు కృష్ణ, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, నూనె కొమరయ్య, పర్లపల్లి రవి, మంగీలాల్, చెల్పూరి సతీష్, బడికెల సంపత్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సాదర్ కమిటీ అధ్యక్షుడిగా బాకం సాయికిరణ్ యాదవ్ ఏకగ్రీవం..

సాధర్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

సుల్తానాబాద్, ప్రభాతవార్త: సుల్తానాబాద్ మండల సాదర్ ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఆరో వార్డు కౌన్సిలర్, సామాజిక సేవకుడు బాకం సాయికిరణ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన నూతన కార్యవర్గ ఎంపికలో యాదవ సంఘం పెద్దలు, కమిటీ సభ్యులు ఆయనను మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా ఓజ్జ సతీష్ యాదవ్, క్యాషియర్‌గా మాజీ కౌన్సిలర్ కూకట్ల గోపి యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు, సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బాకం సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన యాదవ సంఘం పెద్దలకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో సాదర్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా, సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఘనంగా నిర్వహిస్తామని వెల్లడించారు. సంఘం ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ సాదర్ ఉత్సవాల విశిష్టతను భావితరాలకు చాటిచెప్పేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. బాకం సాయికిరణ్ యాదవ్ ఎన్నిక పట్ల పలువురు సంఘం పెద్దలు, నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు శ్రీరామ్ ఇన్సూరెన్స్ ప్రోత్సాహకాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త మండలంలోని పెగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, స్థానిక సర్పంచ్ అరెల్లి రమేష్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ బాలసాని సతీష్ మండల బ్రాంచ్ మేనేజర్ సతీష్ లు హాజరై, పదో తరగతి మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థి నేరెళ్ల శ్రావణ్ కుమార్ కు రూ. 10,000 నగదు ప్రోత్సాహక చెక్కును అందజేశారు. అనంతరం 202627 విద్యా సంవత్సరానికి గాను పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు అందించే రూ. 2 కోట్ల స్కాలర్‌షిప్ పథకానికి సంబంధించిన ఖిచడువుకో తెలంగాణఖి పోస్టర్‌ను అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ "పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇలాంటి ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తే వారిలో చదువు పట్ల శ్రద్ధ, ఆసక్తి పెరుగుతాయి. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు శ్రీరామ్ సంస్థ రూ. 2 కోట్లు కేటాయించడం ప్రశంసనీయం. శ్రీరామ్ గ్రూప్ ఫౌండర్ త్యాగరాజన్ గారు రూ. 3 వేల కోట్లకు పైగా ఆస్తిని సంస్థ ఉద్యోగులకు ధారదత్తం చేసిన మహోన్నత వ్యక్తి. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో దేశ ఆర్థిక రంగంలో తమదైన ముద్ర వేయాలి" అని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉన్నత అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, రాబోయే అకాడమిక్ ఇయర్ విద్యార్థులు కేవలం మండల స్థాయిలో మాత్రమే కాకుండా



విదేశీ నేత వ్యాఖ్యలపై విచారణకు బీజేపీ వినతి

వీసా నిబంధనలు, అనుమతులపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో నిర్వహించిన భారత్ సమ్మిట్ లో విదేశీ రాజకీయ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్‌కుమార్ కోరారు. ఈ మేరకు డీజీపీతోపాటు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు వినతిపత్రం సమర్పించారు. నవంబరు 14న జరిగిన సమ్మిట్‌లో పాల్గొన్న పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్స్ (పీఈఎస్) సెక్రటరీ జనరల్ జియాకోమో ఫిలిబెక్ భారతదేశ అంతర్గత రాజకీయ అంశాలపై వ్యాఖ్యలు చేయడం, ఖివోట్ చోర్.. గద్దీ ఛోడ్‌ఖి నినాదానికి మద్దతు తెలిపారనే అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించారు. భారత ఎన్నికల వ్యవస్థ, ప్రజాస్వామ్య ప్రక్రియపై విదేశీ రాజకీయ ప్రతినిధులు వ్యాఖ్యలు చేయడం సముచితం కాదని బీజేపీ నేత పేర్కొన్నారు. విదేశీ ప్రతినిధికి జారీ చేసిన వీసా కేటగిరీ, భారతదేశంలో రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పొందిన అనుమతులు, విదేశాంగ శాఖ, కేంద్ర హోంశాఖకు సమ్మిట్ నిర్వాహకులు సమర్పించిన సమాచారం తదితర అంశాలపై విచారణ జరపాలని కోరారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన అనుమతులు, విదేశీ ప్రతినిధి ప్రసంగాల వివరాలను కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్- పరిధిలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయా అనే కోణంలో దర్యాప్తు చేసి, తప్పులు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుల్వ లక్ష్మి నర్సయ్య, మిట్టపల్లి సతీష్‌కు మార్, కొండపర్తి సంజీవ్, మడికొండ శ్రీనివాస్, మచ్చ విశ్వాస్, సిలివేరీ అంజి, ఈదునూరి చిరంజీవి, జనగామ శివరాం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో కూడా రాణించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరెల్లి రమేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర చారి ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య సూచించారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పెద్దపల్లిలోని 23వ వార్డులో స్థానిక కౌన్సిలర్ జడల సురేందర్‌తో కలిసి మంగళవారం పర్యటించిన ఆయన, ప్లాట్ల యజమానులు తమ స్థలాల్లో చెట్లు, పిచ్చి మొక్కలు పెరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురికి కాలువల్లో, రోడ్లపై చెత్త వేయకుండా విజిల్ వేస్తూ వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పారిశుధ్య నిర్వహణలో సిబ్బందికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వార్డులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పర్యటనలో వార్డు ఆఫీసర్ యశ్వంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఎలక్ట్రీషియన్ అశోక్, వాటర్ సప్లై లైన్‌మెన్ సంజీవ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నిరసనకు పోలీసుల అడ్డుకట్ట..

సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు!.. కందుల సంధ్యారాణి కేంద్రంగా రామగుండంలో రెండు భిన్న పరిణామాలు

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి కేంద్రంగా మంగళవారం రెండు భిన్న పరిణామాలు చోటుచేసుకున్నాయి. భారత్ సమ్మిట్‌లో భారతదేశం, ప్రజాస్వామ్య వ్యవస్థలపై విదేశీ ప్రతినిధులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పోలీస్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన ఆమెను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మరోవైపు కేకే క్యాపిటల్స్ అధినేత కోట కుమార్ జన్మదిన వేడుకలను అభిమానులు సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు పిలుపు మేరకు సమ్మిట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన విదేశీ ప్రతినిధులు, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు వినతిపత్రం అందజేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 11.30 గంటలకు కమిషనర్‌ను కలిసేందుకు వెళ్తున్న సంధ్యారాణిని ఎస్ఐ జి.హరిశేఖర్ గృహ నిర్బంధం చేశారు. శాంతియుత నిరసనకు, వినతిపత్రం సమర్పించేందుకు అడ్డంకులు కల్పించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, సంధ్యారాణి సూచన మేరకు అంతర్గాం మండల బీజేపీ అధ్యక్షుడు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో తబిత ఆశ్రమంలో కోట కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి, ఆశ్రమానికి క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులు, విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు. వీరేందర్ నాయక్, చిలువేరు కుమార్, సింగారం శ్రీకాంత్, ఎరుకొండ తిరుపతి, లక్ష్మణ్, సంతోష్, అరవింద్, బబ్లూ, దుర్గ, జ్ఞానేశ్వర్, ఎనగంటి యశ్వంత్ తదితరులు.



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు.. కొత్తగా మంజూరైన 724 మందికి పత్రాల అందజేత

రామడుగు, ప్రభాతవార్త: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హత ఉన్నప్పటికీ పెన్షన్ అందని వారు ఎవరైనా ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అర్హత మేరకు పెన్షన్ మంజూరు చేయిస్తామని భరోసా ఇచ్చారు.రామడుగు మండలంలో కొత్తగా మంజూరైన 724 కొత్త పెన్షన్లకు సంబంధించిన మంజూరు పత్రాలను మంగళవారం షానగర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడంలో పెన్షన్లు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న వారు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులకు పెన్షన్ ద్వారా కొంత ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మండలంలో కొత్తగా 724 మందికి పెన్షన్లు మంజూరు కావడం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెన్షన్ మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హత ఉన్నప్పటికీ ఏదైనా కారణంతో పెన్షన్ పొందలేకపోతున్న వారు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడకుండా అధికారులు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పారదర్శకంగా పెన్షన్ల మంజూరు

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాడేకర్ మాట్లాడుతూ.. పెన్షన్ల మంజూరు ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేస్తున్నారని



పేర్కొన్నారు. పెన్షన్‌కు అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు సంబంధిత అధికారులను సంప్రదించి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పెన్షన్ల విషయంలో అర్హత, నిబంధనలను పరిశీలించిన అనంతరం మంజూరు ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన వారు ప్రభుత్వ పథకాల నుంచి దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

లబ్ధిదారుల్లో ఆనందం

కొత్తగా పెన్షన్ మంజూరు కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. చాలా కాలంగా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న తమకు ప్రభుత్వం నుంచి మంజూరు పత్రాలు అందడం ఊరటనిచ్చిందని పలువురు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, అధికారులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి హరీష్, మండల స్పెషల్ ఆఫీసర్ బండి రాజేశ్వరి, తహసీల్దార్ రాజమల్లయ్య, ఎంపీడీవో రాజేశ్వరి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షుడు కొల రమేష్, సర్పంచులు వీర నరసింగరావు, ఎండీ మోయిస్, ఓం ప్రకాష్, గుమ్మడి మల్లేశం, కడారి రాజేష్, వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం మరింత కృషి

పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్... ఐజెయు జాతీయ కార్యవర్గ, టీయూడబ్ల్యూజే హెచ్143 రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా అంకరి ప్రకాష్ మరోసారి ఎన్నికవగా, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే హెచ్143) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కాల్వ రమేష్, ఎర్రోజు వేణుగోపాల్, ముద్దసాని సమ్మయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో సహచర జర్నలిస్టులు వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తిరి తిరుపతి గౌడ్‌ను కూడా అభినందించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త బాధ్యతలు చేపట్టినవారు జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ముందుకు సాగాలని కోరారు. బీఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ ఆధ్వర్యంలోనూ ఇదే కార్యక్రమంలో జర్నలిస్టులకు సన్మానం నిర్వహించారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బెజ్జంకి నరేష్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జంగిలి రాజు యాదవ్, సహాయ కార్యదర్శి ఆర్యాట మల్లేష్ యాదవ్, కార్యవర్గ సభ్యులు కొయ్యడ తిరుపతి, తిరి శంకర్ గౌడ్, సాబీర్ పాషా, తూర్పాటి శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, ఇజ్జిగిరి వెంకటేష్, రాజేందర్, జల్దీ శంకర్, దొమ్మటి రాజేష్, లక్ష్మణ్, షేకిల్, ఉమేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.





బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం!

జూలపల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను దేశ ప్రయోజనాలకు విరుద్ధమైనవిగా భావిస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ ఖండించింది.రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లాల వారీగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది.ఈ నేపథ్యంలో నిరసన కార్యక్రమంలో భాగంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించిన బీజేపీ రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసు,వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్ ని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించింది.శాంతియుత నిరసనలకు అవకాశం ఇవ్వకుండా ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని భావిస్తున్నాం. అరెస్టులతో మా గొంతును నొక్కలేరు.ప్రజాస్వామ్య హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుందీ.





సగం సీజన్ ముగిసినా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించరా?

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త; కరీంనగర్ జిల్లాలో సగం పైగా వరి కోతలు పూర్తయినప్పటికీ, ఇప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంపై బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలకు నేటికీ రైస్ మిల్లులను కేటాయించకపోవడం, ఒక్క క్వింటాల్ ధాన్యం కూడా కొనుగోలు చేయక పోవడం చూస్తుంటే అధికారులు ప్రైవేట్ వ్యాపారులతో కుమ్మక్కయ్యారనే అనుమానం కలుగుతోందని ఆయన ధ్వజమెత్తారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి గోదాములకు తరలించాల్సిన అధికారులు, మిల్లుల కేటాయింపులో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఖరీదు లేకపోవడంతో రైతుల నిస్సహాయతను మధ్య దళారులు ఆసరాగా చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర కంటే క్వింటాలుకు రెండు నుంచి మూడు వందల రూపాయల తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను నిలువు నా దోచుకుంటున్నారని ఆరోపించారు. తక్షణం జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని, వెంటనే కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉమ్మడి జిల్లా పాఠశాలల కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థినిలు ఎంపిక



మల్యాల, ప్రభాతవార్త: ఇటీవల కోరుట్ల లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 17 బాలికల కబడ్డీ పోటీల్లో మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశాలకు చెందిన యశ్విని, మేఘన లు అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 18 న సిరిసిల్ల జిల్లా లోని గాలిపల్లి లో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి పాఠశాలల అండర్ 17 బాలిక కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు తాటిపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు.

584 మందికి చేయూత పెన్షన్లు మంజూరు

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలానికి 584 చేయూత పెన్షన్లు మంజూరైనట్లు మండల అధికారులు తెలిపారు, మండలం లోని 19 గ్రామాలలో బలవంతపూర్ గ్రామానికి 18, గొల్లపల్లి కి 12, గొర్రె గుండం కు 10, గుడి పెట కు 5, లంబాడి పల్లి కి 18, మద్దుట్లకు 31, మల్యాలకు 139, మానాలకు 25, ముత్యంపేటకు 70, మ్మేడ పల్లి 28, నూకపల్లి 14, ఓలాపూర్ కు 27, పోతారం కు 48, రాజారం కు 27, రామన్నపేట కు 13, రాంపూర్ కు 23 ,సర్వపూర్ కు 12, తక్కలపల్లికి 39 తాటిపల్లికి 25, మొత్తం 584 మంది లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరయ్యాయి, ఇదిలా ఉండగా, అనేకమంది అర్హులకు పెన్షన్లు మంజూరు కాలేదని పలువురు ఆరోపిస్తున్నారు, అంతేకాకుండా చేనేత కార్మికులకు జాబితా లో పెన్షన్ల అవకాశం దక్క లేదని పలువురు వాపోయారు,

వేములవాడ మార్కెట్ పీఠం.. ఇద్దరిలో ఎవరికో

ఇద్దరు ఆశావహుల మధ్య పోటీ.. ఆది శ్రీనివాస్ నిర్ణయంపై ఉత్కం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్టీ మహిళకు రిజర్వ్ కావడంతో రాజకీయ ఆసక్తి నెలకొంది. ఈ పదవిని దక్కించుకునేందుకు ఇద్దరు మహిళా ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతోంది.మరో మూడు రోజుల్లో నిర్ణయం వెలువడనుండటంతో రాజకీయ వర్గాల్లో చర్చ జోరందుకుంది. ఇద్దరు ఆశావహుల్లో ఎవరికి పదవి దక్కనుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇద్దరిలో ఎవరికి ఆయన మద్దతు తెలుపుతారు? ఎవరికి అవకాశం కల్పిస్తారన్నది రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.మరో మూడు రోజుల్లో వెలువడనున్న నిర్ణయంతో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి

బండపల్లి గ్రామంలో ప్రత్యేక సభ

చందుర్తి: ప్రభాతవార్త



చిన్నారులలో పోషకాహార లోపంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చందుర్తి మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి.చందుర్తి ఎంపీడీవో రాధ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో 'మంగళవారం 10 నిమిషాలఖి కార్యక్రమంలో భాగంగా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి.ఎంపీడీవో రాధ మాట్లాడుతూ గ్రామంలో పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను ముందస్తుగానే గుర్తించి, వారికి తగిన జాగ్రత్తలు అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సమతుల్య పోషకాహారంతోనే చిన్నారుల శారీరక, మానసిక పెరుగుదల సాధ్యమవుతుందని, గర్భిణులు, బాలింతలు, తల్లులు. కిశోర బాలికలు క్రమం తప్పకుండా పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కటుకం మల్లేశం.ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య. ఐసిపిఎస్ కోఆర్డినేటర్ రాజకుమార్..అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక. న్యాత పద్మ. గసికంటి రేణుక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సి హెచ్ ఓ శశికళ. హెచ్‌ఈఓ ఆంజనేయులు. సిబ్బంది నందిని. వ్రజ. ఆశా కార్యకర్త వసంత మహిళలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్

చందుర్తి :ప్రభాతవార్త



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సనుగుల సహకార సంఘం (సింగిల్ విండో చైర్మన్) ఎగోలపు శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి. చందుర్తి సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని శుద్ధిచేసి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటకం మల్లేశం. ఉప సర్పంచ్ ఇసాక్, సింగిల్ విండో సీఈఓ శ్రీ వర్ధన్. డైరెక్టర్ గడ్డం అనిల్. మాజీ జెడ్పిటిసి పొద్దుపొడుపు లింగారెడ్డి. వార్డు సభ్యులు లింగంపల్లి బాబు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్. రైతులు పాల్గొన్నారు.

బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ..

.అమ్మవారిని దర్శించుకున్న 40 వేలమంది భక్తులు..

వేములవాడ ప్రభాతవార్త



:వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులుతీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మ కు భక్తులు ఒడిబియ్యం, కళ్ళు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్ లను డిఈఓ ప్రతాప నవీన్ పర్యవేక్షి ంచారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. దాదాపు 40 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.అమ్మవారి దర్శనానికి 4 గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

గోపూజతో గోసంరక్షణకు పిలుపు..

జిల్లా గోరక్ష ప్రముఖ్‌గా ప్రదీప్ రావు..

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా గోపాష్టమి వేడుకలు.

.వేములవాడ ప్రభాతవార్త:



భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో గోమాతకు విశిష్టమైన స్థానం ఉందని, గోసంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విశ్వహిందూ పరిషత్ నాయకులు పిలుపునిచ్చారు. కార్తీక శుద్ధ అష్టమి సందర్భంగా వేములవాడ పట్టణంలోని శ్రీ గాయత్రి దేవాలయంలో గోపాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు చేసి, గ్రాసం సమర్పించి భక్తిశ్రద్ధలతో గోపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మరో ముఖ్య పరిణామంగా రాజన్న సిరిసిల్ల జిల్లా విశ్వహిందూ పరిషత్ నూతన గోరక్ష ప్రముఖ్‌గా గన్నమనేని ప్రదీప్ రావును నియమిస్తున్నట్లు నాయకులు ప్రకటించారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ గోసంరక్షణకు కృషి చేస్తానని ప్రదీప్ రావు తెలిపారు. తన నియామకానికి సహకరించిన క్షేత్ర ప్రముఖ్ గుమ్మల సత్యం జీ, విభాగ్ సహ కార్యదర్శి గజం రాజు, జిల్లా కార్యదర్శి గడప కిషోర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నాగుల రాము గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.నూతన బాధ్యతలు చేపట్టిన ప్రదీప్ రావును నాయకులు, కార్యకర్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి, కార్యదర్శి గుండోజు గోపాల్, సనుగుల భాస్కర్, తిప్పర్తి సాయి కృష్ణ, తిప్పర్తి రమేష్, దండి గణేష్, కొక్కు గోపాలకృష్ణ, నంది శివకుమార్ తదితరులు, కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి లో అందరూ భాగస్వామ్యం కావాలి

మాను వాడ గ్రామ సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని మను వాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లో గ్రామ ప్రజలు , ప్రజా ప్రతినిధులు అందరూ సమష్టిగా కష్టపడి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది అని అన్నారు. గ్రామం లో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. అందరూ విధిగా ఇంటి పన్ను నల్ల బిల్లులు చెల్లించాలని తెలిపారు. మన వెంట పలువురు పాలకవర్గం సభ్యులు ఉన్నారు.



కొత్తపేటలో ప్రమాదకరంగా మూలమలుపులు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని కొత్తపేట గ్రామంలో ప్రమాదకరంగా మూల మలుపులు తయారయ్యాయి. ఆర్ అండ్ బి అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల ఇబ్బందికరంగా మూలమలుపులు ఉన్నాయని తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇసుక కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న గృహ నిర్మాణ దారులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని పలు గ్రామాలలో ఇసుక లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు గృహ నిర్మాణ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇసుక లేక గృహ నిర్మాణ దారులు అధిక రెట్లు వెచ్చించి సుదూర ప్రాంతాల నుండి ఇసుక తెప్పిస్తున్నామని పేర్కొన్నారు. మండలం లో గతం లో మాను వాడ , మల్లాపూర్ లలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

వెంకట్రావు పల్లి లో రాజన్న హోటల్ వద్ద నిబంధనలకు విరుద్ధం గా పార్కింగ్

వెంకట్రావు పల్లి లో రాజన్న హోటల్ వద్ద నిబంధనలకు విరుద్ధం గా పార్కింగ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని వెంకట్రావు పల్లి లో రాజన్న హోటల్ వద్ద నిబంధనలకు విరుద్ధం గా రోడ్డు పైన పార్కింగ్ చేసి ప్రయాణికులకు ఇబ్బంది కరంగా మారుస్తున్నారని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే నిబంధనల కు విరుద్ధంగా నడుస్తున్న హోటల్ ను సీజ్ చేయాలని ,గ్రామ కార్యదర్శి ,గ్రామ పంచాయతీ పాలకవర్గం కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సమయ పాలన పాటించని కొదురు పాక వెటర్నరీ డాక్టర్



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని కొదురు పాక వెటర్నరీ డాక్టర్ సమయ పాలన పాటించడం లేదు అని పలువురు ఆరోపించారు .సమయ పాలన పాటించని సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రైతుల ఆర్థిక అభివృద్ధికి దీర్ఘకాలిక రుణాలు దోహదం

సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త:

రైతుల ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయ అనుబంధ అవసరాల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందిస్తున్న దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మంథని సొసైటీ ఆధ్వర్యంలో మంథని మండలం మంథని, బిట్టుపల్లి గ్రామాలకు చెందిన ముగ్గురు రైతులకు దీర్ఘకాలిక రుణాల చెక్కులను సంఘ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య అందజేశారు. ఈ సందర్భంగా మంథని గ్రామానికి చెందిన చందుపట్ల శ్రీనివాస్ రెడ్డికి రూ.5 లక్షలు, ఆకుల వంశీ కుమారికి రూ.6 లక్షలు, బిట్టుపల్లి గ్రామానికి చెందిన మాటేటి కుమారస్వామికి రూ.6 లక్షల చొప్పున



మొత్తం రూ.17 లక్షల విలువైన రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా రైతులకు అవసరమైన రుణ సదుపాయాలు కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైతులు సహకార సంఘం అందిస్తున్న రుణ సదుపాయాలను వినియోగించుకొని వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షి ంచారు.

సాగుభూమి సంరక్షణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

కెవికె రామగిరి ఖిల్లా సైంటిస్ట్ వినోద్

అడవిశ్రీరాంపూర్‌లో కేతి బచావ్ అభియాన్ కార్యక్రమం

ముత్తారం, ప్రభాతవార్త:

సాగుభూమి సంరక్షణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కెవికె రామగిరి ఖిల్లా సైంటిస్ట్ వినోద్ సూచించారు. మంగళవారం ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌లో కేతి బచావ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె రామగిరి ఖిల్లా సైంటిస్ట్ వినోద్ మాట్లాడుతూ సాగుభూమి సంరక్షణకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమతుల్య, సహజ ఎరువుల వినియోగాన్ని పెంచడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని, నీటితో పాటు ఇతర వనరులను కాపాడుకోవాలని తెలిపారు. సుస్థిర పోషక యాజమాన్యాన్ని అనుసరిస్తూ సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని రైతులకు వివరించారు. రానున్న ఎల్‌నినో



ప్రభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న నీటి వసతులకు అనుగుణంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడవిశ్రీరాంపూర్ సర్పంచ్ బి. అన్నపూర్ణ, మండల వ్యవసాయ అధికారి జె. అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. శ్రీలేఖ, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం. రాజయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మంథనిలో 27వ తేదీ శుక్రవారం గోదావరి మహా హారతి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ

మంథని రూరల్ ప్రభాతవార్త :

మంత్రపురిలో ఈనెల 27 శుక్రవారం గోదావరి మహా హారతి కార్యక్రమం నిర్వహించనున్నామని గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ తెలిపారు. మంగళవారం ఉదయం గోదావరి హారతి ఉత్సవ సమితి సన్నాహక సమావేశం లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించుకుని ఈ సంవత్సర నూతన ఆహ్వాన సమితిని రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్ బోయిని నారాయణ ఆహ్వాన సమితి సభ్యులుగా కొత్త శ్రీనివాస్ గుప్తా, మేడగొని రాజమోళి గౌడ్, రావుల సతీష్, కొమరవెల్లి విజయ్ కుమార్, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, బోగోజు శ్రీనివాస్ ,కొమరవెల్లి సత్యనారాయణ, నాంపల్లి రమేష్, నూక శ్రీనివాస్,కొమురవెల్లి హరీష్ గుప్తా, నామని నగేష్, గాజుల సురేష్, రాపర్తి సంతోష్, బండారి సునీత, గాదె లావణ్య.కొంజర్ల ఉషారాణి, రేపాల ఉమాదేవి, రావికంటి రేణుక, రాచర్ల తిరుమల తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కార్తీక మాసంలో మంత్రపురి గౌతమేశ్వరుని సన్నిధిలో గోదావరి నది తీరంలో మహా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈనెల



27వ తేదీ శుక్రవారం నిర్వహించే కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని తెలిపారు. వేద కాలం నదులను పూజించే హైందవ సంస్కృతిలో భాగంగా కొనసాగుతూ వస్తుందని ఈ విధమైన పరంపరను 2012వ సంవత్సరం నుండి తెలంగాణ లో కొనసాగిస్తూ వస్తున్నామని అన్నారు. కార్తీక మాసంలో నదిలో దీపారాధన నిండు నూరేళ్ల మాంగళ్యబలం సిద్ధిస్తుందని కుటుంబం సంక్షేమంగా విలసిల్లుతుందని పూర్వం నుండి అనుసరిస్తున్న ఆచార విధానమని అన్నారు.

ఈనెల 22న జరిగే చలో మేడారం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

రామగిరి ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈనెల 22న చలో మేడారం కార్యక్రమాన్ని విజవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పిలుపునిచ్చారు. మంగళవారం రామగిరి మండలం సెంటనరీకాలనీ అమరవీరుల స్తూపం వద్ద వారు మాట్లాడుతూ 33 జిల్లాల ఉద్యమకారులందరూ ఇందులో భాగస్వాములై సమ్మక్క సారక్క కృపకు పాత్రులు కావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పిలుపు నిచ్చారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కృషి వాళ్ళనే ఉద్యమకారులను గుర్తించడానికి కేకే కమిటీ వేయడం జరిగిందని కమిటీ త్వరగా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.కాలయాపన జరిగితే ఉద్యమకారుల ఆవేదన ఆక్రోషంగా మారే పరిస్థితి ఉందని కాబట్టి ప్రజా ప్రభుత్వాన్ని గత ప్రభుత్వంకి పట్టిన పరిస్థితి రాకుండా త్వరగా ఉద్యమకారులకు గుర్తింపు కార్డుతో పాటు సంక్షేమ



ఫలాలు అందేల 25 వేల పెన్షన్ 250 గల స్థలం ఇవ్వాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జునుగారి సుధాకర్,కొండ సమ్మయ్య, కీర్తి లక్ష్మీనారాయణ, దూట సూర్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

సిహెచ్ పి హౌస్ కీపింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు

లాభాల వాటా వెంటనే చెల్లించాలి

ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న

రామగిరి ప్రభాతవార్త

రామగుండం ఆర్.జి త్రీ ఓ సి పి వన్ సిహెచ్ పి హౌస్ కీపింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు నాలుగు నెలల వేతనాలు లాభాల వాటా 5500 వెంటనే చెల్లించాలని కోరుతూ ఆర్ జి త్రీ జిఎం సుంకర మధుసూదన్ కు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లేబర్ ఆఫీస్ లో ఈనెల 4న కేసు ఫైలు చేయడమైనదని జియం దృష్టికి తీసుకువచ్చారు. కావున సంబంధిత కాంట్రాక్టర్ తో సంబంధం లేకుండా ఈ కార్మికులకు వెంటనే వేతనాలు లాభాల వాటా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ వినతి పత్రంలోపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సది,

మంథని వార్త

గోపాష్టమి సందర్భంగా గోశాలలో ఘనంగా గోపూజ కార్యక్రమం

మంథని రూరల్ ప్రభాతవార్త



:గోమాతల పవిత్రతను, హిందూ ధర్మంలో గోసేవకు ఉన్న విశిష్టతను చాటిచెప్పే గోపాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మంథనిలోని శ్రీ గౌతమేశ్వర గోశాలలో గోపూజ కార్యక్రమాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోమాతలకు ప్రత్యేక అలంకరణలు చేసి, పసుపు కుంకుమలు, పుష్పమాలలతో పూజలు నిర్వహించి, హారతులు సమర్పించారు. గోమాతలకు పూజలు చేసి వాటికి ఆహారాన్ని అందిస్తూ తమ భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మంథని మహిళా భక్తులు ఉత్సాహంగా పాల్గొని గోమాతల పట్ల తమకున్న భక్తిభావాన్ని, సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.గోమాతను పూజించడం అంటే సకల దేవతా స్వరూపాలను ఆరాధించడమేనని, గోమాతల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.గోసేవలో మహిళలు చూపిన చొరవ, భక్తి, సేవాభావం అభినందనీయమని శ్రీ గౌతమేశ్వర గోశాల నిర్వాహకులు తెలిపారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం సద్వినియోగం చేసుకోండి

మున్సిపల్ కమిషనర్ మనోహర్

మంథని రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం నమోదు కార్యక్రమం పై మంథని పట్టణ ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. ఈ పథకం కింద 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు గల ప్రతి కుటుంబం నుండి కుటుంబ పెద్ద లేదా ఒక కుటుంబ సభ్యుడు నమోదు చేసుకోవడానికి అర్హులని అన్నారు.రేషన్ కార్డు ఉన్నవారితో పాటు రేషన్ కార్డు లేని వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని . రేషన్ కార్డు లేని వారు ఆధార్ కార్డు ప్రతిని సమర్పించవలన్నారు.ఈ పథకంలో నమోదు చేసుకునేందుకు సంబంధించిన స్థలం, తేదీ, సమయం వివరాలను తదుపరి ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలియజేయడం జరుగుతుందన్నారు .కావున అర్హులైన పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించి, నమోదు కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన పొట్ల పోషం ఇటీవల అనారోగ్యంతో మృతిగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శ్రీను బాబు ఆదేశాల మేరకు మంగళవారం మృతుడు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనం రామచందర్రావు,ఉపసర్పంచ్ శ్రీకాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు తొగరి చంద్రయ్య, గొరై నరేష్ యాదవ్, అడ్డూరి ప్రవీణ్, రామిండ్ల రాజేందర్ ,రత్న రాజేశం, పొట్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మల్లన్నపేటకు నూతన సహకార సంఘం మంజూరు

సింగిల్ విండో ఏర్పాటుకు సహకార సంఘాల కార్యదర్శి ఉత్తర్వులు జారీ
ఫలించిన భీమ సంతోష్ కృషి.. ఎనిమిది గ్రామాల రైతులకు ప్రయోజనం
మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌కు గ్రామస్తుల కృతజ్ఞతలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామానికి నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) మంజూరైంది. ఈ మేరకు సహకార సంఘాల కార్యదర్శి సురేంద్రమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల జిల్లాలో 12 నూతన సింగిల్ విండోలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో మల్లన్నపేట గ్రామానికి చోటు దక్కింది.సహకార సంఘాల ద్వారా రైతులకు అందించే సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతన సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గొల్లపల్లి మండలానికి ఒక నూతన సింగిల్ విండో కేటాయించడంతో మండలంలోని పలు గ్రామాల నాయకులు తమ గ్రామాల్లో ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు.ఈ నేపథ్యంలో మల్లన్నపేటలో సింగిల్ విండో ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల ఉన్న ఎనిమిది గ్రామాల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని భీమ సంతోష్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం ఉండటంతో పాటు, భౌగోళికంగా కూడా రైతులకు అనుకూలమైన ప్రాంతమని వివరించారు. ఈ కేంద్రం ఏర్పాటు వల్ల రైతులకు రవాణా భారం తగ్గడంతో పాటు సహకార సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయని



ప్రతిపాదించారు.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి సింగిల్ విండో మంజూరుకు ప్రత్యేక చొరవ చూపారు. మంత్రి సానుకూలంగా స్పందించి, అవసరమైన ప్రతిపాదనలు రాష్ట్ర సహకార శాఖకు పంపించడంలో సహకరించడంతో పాటు అధికారులకు తగిన సూచనలు చేశారు.ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో మల్లన్నపేటకు చోటు దక్కడంతో మల్లన్నపేట పరిధిలోని ఎనిమిది గ్రామాల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా సింగిల్ విండో ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌కు, భీమ సంతోష్‌కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నూతన సింగిల్ విండో అందుబాటులోకి వస్తే మల్లన్నపేట పరిధిలోని ఎనిమిది గ్రామాల రైతులకు వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర సహకార సేవలు మరింత చేరువ కానున్నాయి. రైతుల వ్యవసాయ అవసరాలకు ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడనుంది.

కేటీఆర్‌తో మాజీ మంత్రి రాజేశం గౌడ్ భేటీ

జగిత్యాల జిల్లా రాజకీయాలు, బీఆర్ఎస్ పార్టీ బలోపేతంపై చర్చ
లుగునూరు దీక్షా దివస్ సభ విజయవంతానికి కార్యాచరణపై సమాలోచలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలతో పాటు జగిత్యాల జిల్లా రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా జగిత్యాల జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి, నియోజకవర్గాల వారీగా రాజకీయ పరిణామాలు, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత క్రియాశీలం చేయాల్సిన అవసరంపై అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రజా సమస్యలపై పార్టీ తరఫున మరింత చురుకైన పాత్ర పోషించడం, ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ విధానాలు, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు వివరించడం వంటి అంశాలు చర్చకు వచ్చినట్లు తెలిసింది.ఈ నెల 29న కరీంనగర్ జిల్లా అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ సభను విజయవంతం చేయడంపై ప్రత్యేకంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నవంబర్ 29కు ఉన్న చారిత్రక ప్రాధాన్యతను ప్రజలకు గుర్తుచేస్తూ, పార్టీ శ్రేణులను సమీకరించడం, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాయకులు,



కార్యకర్తలను సమన్వయం చేయడం, సభకు ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించేలా కార్యాచరణ రూపొందించడం వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష, అనంతర పరిణామాలు రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక ఘట్టాలుగా నిలిచాయి. ఈ ఉద్యమ స్ఫూర్తిని పార్టీ శ్రేణుల్లో మరోసారి నింపడంతో పాటు, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో బీఆర్ఎస్‌ను ప్రజలకు మరింత చేరువ చేయడానికి దీక్షా దివస్‌ను వేదికగా మలుచుకోవాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది.మరోవైపు, రాజేశం గౌడ్ ఇటీవల మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిని కేటీఆర్ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఇరువురు ఆప్యాయంగా ముచ్చటిస్తూ పలు రాజకీయ, పార్టీ సంబంధిత అంశాలపై చర్చించారు.సీనియర్ రాజకీయ నాయకుడిగా, తెలంగాణ తొలి ఆర్థిక సంఘం చైర్మన్‌గా పనిచేసిన రాజేశం గౌడ్‌కు ఉన్న రాజకీయ అనుభవం, జగిత్యాల జిల్లా రాజకీయాలపై అవగాహన పార్టీకి ఉపయోగపడే అంశాలుగా ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్లు అందిస్తాం

నిరుపేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం
690 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ
ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని 690 మంది వికలాంగులు, వితంతువులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన చేయూత పెన్షన్ పత్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన చేతుల మీదుగా అందజేశారు. పెన్షన్ పత్రాలు



అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు కృషి చేస్తోందన్నారు. సమాజంలోని పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పేద కుటుంబాలకు పెన్షన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా వారి జీవనానికి భరోసాగా నిలుస్తాయని అన్నారు. అర్హులైన వారు ఎవరూ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, యంపిడిఓ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రమేష్, రాము, నుస్తులపూర్ సింగిల్ విండో చైర్మన్ మోరపల్లి రమణా రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, మాచర్ల అంజయ్య, మేడి అంజయ్య, మామిడి అనిల్ కుమార్, గోపు మల్లారెడ్డి, ఎలుక రాజు, రాములు యాదవ్,నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి నాయకులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిది

లబ్ధిదారులకు రూ.2.40 లక్షల చెక్కుల పంపిణీ



పెగడపల్లి, ప్రభాతవార్త:

పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి అన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సహకారంతో మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన శనిగరపు అంజయ్యకు మంజూరైన రూ.2 లక్షల చెక్కును, నిరటి లక్ష్మీ రాజంకు మంజూరైన రూ.40 వేల చెక్కును పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా కడారి తిరుపతి మాట్లాడుతూ.. పేదలు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందినప్పుడు ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, డైరెక్టర్ మ్యాకల మల్లయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దికొండ మహేందర్, నాయకులు సంధి మల్లారెడ్డి, కట్ల సత్తయ్య, సుంకె హమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

గోరక్షణకు ప్రతి ఒక్కరూ సంకల్పించాలి.

.ధర్మపురి, ప్రభాతవార్త:



గోవులను పోషించడం అంటే ప్రకృతిని పరిరక్షించుకోవడమేనని ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ గుడ్ల నరహరి అన్నారు. ధర్మపురి పట్టణంలోని రామలింగేశ్వర ఆలయంలో విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన గోపూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు తొలిసారిగా గోవులను మేతకు తీసుకెళ్లిన శుభదినాన్ని పురస్కరించుకుని గోరక్షణకు ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. గోవుల పట్ల భక్తిభావం పెంపొందించేలా తల్లులు, పిల్లలను ప్రోత్సహించి రాబోయే తరాలను గోభక్తులుగా తీర్చిదిద్దాలని కోరారు.స్థానిక వేద బ్రాహ్మణులు పాలెపు ప్రవీణ్ శర్మ, సాయి గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరక్ష జిల్లా ప్రముఖ్ రాయిల్ల రవికుమార్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు అల్లం దుర్గాప్రసాద్, కస్తూరి రాజన్న,జక్కు దేవేందర్ , వెలగందుల రవి, చీపిరిశెట్టి దేవేందర్, మామిడాల రవీందర్, మోటూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోదావరి నది హారతి.

.ధర్మపురి, ప్రభాతవార్త



:కార్తీకమాసం సందర్భంగా నిర్వహిస్తున్న గోదావరి నది హారతి ఎనిమిదో రోజు కార్యక్రమం భక్తిపారవశ్యంతో సాగింది. స్థానిక శారదా మహిళా మండలి, వాసవి మహిళా మండలి సభ్యులతో పాటు కరీంనగర్‌కు చెందిన తిరుమల సేవా గ్రూప్, పెద్దపల్లికి చెందిన శ్రీవల్లి సేవా గ్రూప్ సభ్యులు దేవస్థానం అర్చకులు, సిబ్బంది, భక్తులతో కలిసి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం నుంచి మేళతాళాలు, హరినామ సంకీర్తనల మధ్య గోదావరి నది వరకు శోభాయాత్రగా చేరుకున్నారు. అనంతరం నది ఒడ్డున విశేష పూజలు నిర్వహించి, గోదావరిలో దీపాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ అల్వాల శ్రీనివాస్, దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్ జక్కు పద్మ తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలి

అలుగునూరులో భారీ బహిరంగ సభ.. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల

కరీంనగర్, ప్రభాతవార్త,ప్రతినిధి : ఈ నెల 29న అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలని, జన సమీకరణ నుంచి సభా నిర్వహణ వరకు ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చింతకుంటలో గల బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన దీక్షా దివస్ నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 29న అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ సభ ఏర్పాట్లు, జన సమీకరణ, ప్రచార కార్యక్రమాలు, రవాణా, పార్కింగ్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి కార్యాచరణ రూపొందించారు.



జన సమీకరణపై ప్రత్యేక దృష్టి

దీక్షా దివస్ సభకు భారీ ఎత్తున మందిని సమీకరించేలా నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సమావేశంలో సూచించారు. పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించి జన సమీకరణ ప్రక్రియను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో సభకు హాజరయ్యేలా నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యక్రమాలను చేపట్టాలని చర్చించారు. సభ జరిగే రోజు వరకు ప్రతిరోజూ ప్రజల్లోకి వెళ్లేలా ఏదో ఒక కార్యక్రమం చేపట్టాలని నాయకులకు సూచించారు. దీక్షా దివస్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించేందుకు బొట్టు కార్యక్రమం, డప్పు కొట్టే కార్యక్రమం, వాల్ రైటింగ్, కరపత్రాల పంపిణీ వంటి ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు దీక్షా దివస్ కార్యక్రమం గురించి వివరించేలా ప్రచారాన్ని ముమ్మరం చేయాలని సూచించారు.

సోషల్ మీడియాపై ప్రత్యేక కార్యాచరణ

ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియా ప్రచారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో చర్చించారు. దీక్షా దివస్‌కు సంబంధించిన కార్యక్రమాలు, ప్రచార వివరాలు, ఫొటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం సూచించిన ఫొటోలు, ప్రచార సామగ్రినే వినియోగించాలని నాయకులకు సూచించారు. సభ జరిగే వరకు ప్రతిరోజూ చేపట్టే కార్యక్రమాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ ప్రజలకు సమాచారం చేరవేయాలని పేర్కొన్నారు.

కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు అనుమతుల కోసం లేఖలు

అలుగునూరులో సభ నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు అధికారికంగా అనుమతులు కోరుతూ లేఖలు అందించాలని సమావేశంలో నిర్ణయించారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, వాహనాలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సభకు వచ్చే వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలని, ప్రత్యేక పార్కింగ్ స్థలాలను గుర్తించి వాహనాల నిలిపివేతకు తగిన ఏర్పాట్లు చేయాలని చర్చించారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

సభకు హాజరయ్యే మందికి అవసరమైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్ణయిం చారు. రవాణా, ట్రాఫిక్, పార్కింగ్ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులకు సూచించారు.

నాయకులకు బాధ్యతలు.. నిరంతర పర్యవేక్షణ

సభ విజయవంతానికి పార్టీ ముఖ్య నాయకులకు జన సమీకరణ, ప్రచారం, రవాణా, పార్కింగ్, సభా ఏర్పాట్లకు సంబంధించిన బాధ్యతలను అప్పగించాలని సమావేశంలో నిర్ణయించారు. మండలాలు, గ్రామాల వారీగా సమన్వయకర్తలను నియమించి బాధ్యతలను పర్యవేక్షించాలని సూచించారు. సభ జరిగే రోజు వరకు చేపట్టే కార్యక్రమాలపై రోజువారీ సమీక్ష నిర్వహిస్తూ, అవసరమైన మార్పులు, ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్ కుమార్, మాజీ మంత్రులు జీవన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, ఒడితల సతీష్ కుమార్, రవిశంకర్, దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు,తోట ఆగయ్య, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లు తుల ఉమ, దావ వసంత, మాజీ మేయర్ రవీందర్ సింగ్ పొన్నం అనిల్ కుమార్ నాయకులు, పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి

క్రీడాకారిణి నూరేన్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందన.

కరీంనగర్,ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఇటీవల రజత పతకం సాధించిన కరీంనగర్ పట్టణం సవారణ్ స్ట్రీట్‌కు చెందిన నూరేన్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించి, ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. జాతీయ స్థాయి పోటీలలోనూ సత్తా చాటి పతకాలు సాధించాలని, తద్వారా కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని నూరేన్‌కు సూచించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నూరేన్ మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలలో 11 స్వర్ణ, 14 రజత పతకాలు సాధించి నట్లు తెలిపారు. వచ్చే నెలలో మహారాష్ట్రలో జరగనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొనబోతున్నట్లు వెల్లడించారు. అథ్లెటిక్స్ విభాగంలో మరింత రాణించి, జిల్లాకు పేరు తీసుకురావడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు సమీపర్వేజ్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ విద్యార్థి

కొత్తపల్లి ప్రభాతవార్త కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థి జి.అభయ్ రామ్(6వ తరగతి) అత్యంత ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక అభినం దన సభకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు సామాజిక సంబంధాలు మెరుగు పరచుకో వడంలో చెస్ క్రీడా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతిరోజు కొంత సమయం చెస్ ఆడడం వలన జ్ఞాపక శక్తి పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని ప్రపంచవ్యాప్తంగా ఈ క్రీడకు



ఎంతో క్రేజ్ ఉందని, పిల్లలు చెస్ పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు. అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులచే చెస్ క్రీడలో శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహించే పోటీలకు సైతం ఎంపిక చేస్తూ అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా స్థాయి చెస్ పోటీలలో ఆల్ ఫోర్స్ స్కూల్ విద్యార్థి అద్భుత ప్రదర్శన కనబరచి 9వ స్థానాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా త్వరలో గజ్వేల్ లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు సైతం ఎంపికవ్వడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. విజేతకు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, రాష్ట్ర స్థాయిలోనూ అత్యుత్తమ విజయాన్ని నమోదు చేసి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పాల్, ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు



అంజన్న నిజరూప దర్శనానికి డిప్యూటీ సీఎం గవర్నర్‌కి ఆహ్వానం

మల్యాల,ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి వారి ఆలయంలో జరుగుతున్న శ్రీ స్వామివారి చందనం తొలగింపు, మహా సంప్రోక్షణ అనంతరం ఈనెల 21 నుండి శ్రీ స్వామివారి నిజరూప దర్శన కార్యక్రమాలకు హాజరు కావలసిందిగా కోరుతూ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఎండోమెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయర్, కొండగట్టు ఆలయ ఈ వో అంజనా రెడ్డి లు మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్ల లను ప్రజా భవన్ లో కలిసి శ్రీ స్వామివారి చందనోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేశారు, ఈ సందర్భంగా, కొండ గట్టు ఆలయ విశిష్టతను వివరించి 60 ఏళ్ల తర్వాత చేపడుతున్న మహోత్తర కార్యక్రమానికి హాజరై శ్రీ స్వామివారి అసలు రూపాన్ని దర్శించుకోవాలని వారు కోరారు, ఆలయ వేద పండితులు, కార్యక్ర మంలో వేద పండితులు, అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు,



ఫిర్యాదారులతో పోలీసులు మర్యాదపూర్వకంగా ఉండాలి..

కరీంనగర్ సిపి గౌస్ ఆలం

మానకొండూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ..

మానకొండూర్, ప్రభాతవార్త: పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదారులతో పోలీసులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితుల సమస్యలను శ్రద్ధగా విని వారికి త్వరిగతిన న్యాయం చేకూర్చాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పోలీస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం మానకొండూర్ పోలీస్ స్టేషన్‌ను కరీంనగర్ సీపీ గౌస్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ కాపీలు, పెండింగ్ కేసులు, రౌడీ షీటర్ల రికార్డులను, పోలీస్ స్టేషన్ ఆవరణ, రిసెప్షన్ కౌంటర్, లాకప్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం వహించరాదని, స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్, నిఘా ఉంచాలని సూచించారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ సీఐ శ్రీలత, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



రాజన్న ఆలయం ఎవరి జాగీరు కాదు.. కోట్లాది హిందువుల ఆరాధ్య దైవం.

.ఆలయ అభివృద్ధి పనుల్లో పారదర్శకత ఏది? గర్భగుడి శిఖరాన్ని తొలగించాల్సిన అవసరం ఏమొచ్చింది

?మీడియా, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆలయంలోకి అనుమతి కల్పించాలి: బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

.వేములవాడ ప్రభాత వార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పేరుతో ప్రాచీన నిర్మాణాలు, ఆగమ సంప్రదాయాలకు నష్టం కలిగించే చర్యలను సహించేది లేదని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి స్పష్టం చేశారు. రాజన్న ఆలయం ఎవరి వ్యక్తిగత జాగీరు కాదని, కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమని పేర్కొన్నారు.వేములవాడలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోపి మాట్లాడుతూ.. గతంలో గర్భగుడిని ముట్టుకోబోమని చెప్పిన అధికారులు ఇప్పుడు గర్భగుడి శిఖరాన్ని తొలగించే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఆలయ అభివృద్ధి పనులపై అనేక అనుమానాలు ఉన్నాయని, శృంగేరి పీఠం నుంచి తీసుకున్న అనుమతులు, సంబంధిత పత్రాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులు, ఇప్పటివరకు చేసిన ఖర్చు, కాంట్రాక్టర్ వివరాలు, పనుల పురోగతిపై పూర్తి పారదర్శకత ఉండాలని కోరారు.



దక్షి ణామూర్తి విగ్రహం, వెయ్యి స్తంభాల మండపం వంటి ప్రాచీన నిర్మాణాల పరిస్థితిని కూడా వెల్లడించాలని అన్నారు.ఆలయంలో జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు మీడియా ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అనుమతి కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆలయ పరిరక్షణ కోసం ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులను అరెస్టు చేయడం సరికాదని విమర్శించారు. ఆలయ అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కాదని, ప్రాచీన వైభవం, హిందువుల మనోభావాలకు భంగం కలిగించే చర్యలను మాత్రమే వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. డిమాండ్లు పరిష్కరించే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సిరికొండ శ్రీనివాస్, పొన్నాల తిరుపతిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రెగుల సంతోష్ బాబు, పట్టణ కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్‌తో పాటు పలువురు జిల్లా, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయం ముందు ఉద్రిక్తత.. బీజేపీ ఆందోళనతో కలకలం!

విమాన గోపురం పనులు నిలిపివేయాలని డిమాండ్..

ఆలయ ప్రధాన గేటు వద్ద బీజేపీ నాయకుల ఆందోళన.

.ఆలయంలోకి ఒక్కసారిగా చొచ్చుకెళ్లేందుకు యత్నం..

అడ్డుకున్న పోలీసులు.. పలువురి అరెస్ట్.

.వేములవాడ ప్రభాత వార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు మంగళవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆలయంలో చేపడుతున్న విమాన గోపురం నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన గేటు వద్ద ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది.ఆలయ ప్రాచీన నిర్మాణాలకు నష్టం కలుగుతోందని, గర్భగుడి విమాన గోపురం పనులపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ శ్రేణులు నిరసన చేపట్టాయి. ఆందోళనలో భాగంగా కొందరు నాయకులు ఆలయ ప్రధాన గేటును పగలగొట్టి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో



కార్యకర్తలు ఆలయంలోకి ప్రవేశించేందుకు యత్నించడంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.అప్పటికే భారీగా మోహరించిన పోలీసులు బీజేపీ నాయకులు, కార్యకర్తలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.రాజన్న ఆలయ అభివృద్ధి పనులపై గత కొంతకాలంగా బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, తాజాగా జరిగిన ఆందోళనతో ఆలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆలయ నిర్మాణ పనులపై అధికారులు ఎలాంటి వివరణ ఇస్తారో, ఈ వివాదం ఎలాంటి మలుపు తిరుగుతుందోనన్న ఆసక్తి స్థానికంగా నెలకొంది.

హుజురాబాద్ క్లబ్ నూతన సెక్రటరీ మల్లారెడ్డికి ఘన సన్మానం

క్లబ్ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలి

ప్రముఖుల పిలుపు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఆదివారం జరిగిన హుజురాబాద్ క్లబ్ ఎన్నికల్లో సెక్రటరీగా ఘన విజయం సాధించిన కటుకూరి మల్లారెడ్డిని పలువురు ప్రముఖులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మ ణ్ రావు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోనే అతి తక్కువ సమయంలో హుజురాబాద్ క్లబ్‌ను అద్భుతంగా



తీర్చిదిద్దిన ఘనత కెప్టెన్ లక్ష్మీ కాంతరావుకు దక్కిందని కొనియాడారు. కెప్టెన్ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా క్లబ్‌ను మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నూతన కార్యవర్గంపై ఉందని పేర్కొన్నారు. సర్పంచ్‌గా గ్రామంలోనే కాకుండా, సెక్రటరీగా క్లబ్‌ను కూడా మల్లారెడ్డి అభివృద్ధి పథంలో నడిపించాలని వారు ఆకాంక్షించారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.అంతకుముందు, కెప్టెన్ లక్ష్మీకాంతరావు

పెరిక కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బత్తుల రమేష్ కుల సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

రామగిరి ప్రభాతవార్త

పెరిక కుల సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన బత్తుల రమేష్ నియమితులయ్యారు. మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు దుండే మల్లేశం ఆయన నియామకాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా బత్తుల రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కుల సంఘంలోని ప్రతి ఒక్కరినీ కలుపుకొని ఐక్యతతో ముందుకు సాగుతానని, పెద్దపల్లి జిల్లా పెరిక కుల సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మద్ద లింగన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, జిల్లా అధ్యక్షులు దుండే మల్లేశం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందుల సదానందం, రామగిరి మండల అధ్యక్షుడు ఉగ్గే కుమార్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బూరుగు పల్లి లో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ శరత్ బాబు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం ను స్పెషల్ ఆఫీసర్ శరత్ బాబు సందర్శించి తల్లి పాల వారోత్సవాల లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ ,డాక్టర్, అంగన్వాడి టీచర్ లు ,తదితరులు పాల్గొన్నారు.

శృంగేరి పీఠం సూచనలతోనే రాజన్న ఆలయ అభివృద్ధి పనులు.

.గర్భాలయానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా శిఖర నిర్మాణం.

. అపోహలు నమ్మవద్దని అర్చక బృందం విజ్ఞప్తి

వేములవాడ ప్రభాత వార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు శృంగేరి శారదా పీఠాధిపతుల సూచనలు, సలహాలు, ఆశీస్సులతో శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయని ఆలయ అర్చక బృందం స్పష్టం చేసింది. ప్రాచీన గర్భాలయానికి ఎలాంటి హాని కలగకుండా, సాంకేతిక నిపుణుల పరిశీలన అనంతరం శిలామయ శిఖర నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపింది. ప్రత్యేక శుభ ముహూర్తంలో ధాన్యాధివాసం నిర్వహించి, శిఖర కలశాన్ని భద్రపరిచినట్లు పేర్కొంది. నిత్య పూజా కైంకర్యాలకు ఆటంకం కలగకుండా నిర్ణీత సమయాల్లోనే పనులు నిర్వహిస్తున్నామని వెల్లడించింది. ఆలయ అభివృద్ధి పనులపై భక్తులు ఎలాంటి అపోహలు, వదంతులు నమ్మకుండా సహకరించాలని ఆలయ వర్గాలు విజ్ఞప్తి చేశాయి.

నేటి నుంచి శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలు

హుజురాబాద్ రూరల్ ప్రభాత వార్త:



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి మెయిన్ కెనాల్ ప్రక్కన నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది. బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజుల పాటు ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ముఖ్య ఘట్టమైన యంత్ర స్థాపన, శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు శుక్రవారం ఉదయం 9:48 గంటలకు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా జరగనున్నాయి.ఈ పవిత్ర మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షులు దొంత రమేష్, ప్రధాన కార్యదర్శి అంగిర్క ప్రసాద్, కార్యదర్శి సందమల్ల బాబు, 14వ వార్డు కౌన్సిలర్ వజ్జపెల్లి వెంకటేశ్వర్లు, 24వ వార్డు కౌన్సిలర్ నాంపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు.

కన్నుల పండువగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

:హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో గల నవగ్రహ, శ్రీ సంతోషి మాత పరివార దేవత సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల దీక్షను పురస్కరించుకుని మహా పడిపూజ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ కొత్త అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుకకు పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుండి



అయ్యప్ప మాలధారులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేద పండితులు ఎస్. కిరణ్ కుమార ఆచార్యులు, సుజిత్ శ్రీమాన్ ఆచార్యుల మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా ధ్వజారోహణ నిర్వహించారు. అనంతరం గణపతి పూజ, గణపతి హోమం, అభిషేకాలు జరిపారు. వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన పద్దెనిమిది మెట్లకు (పడికి) జ్యోతి ప్రజ్వలన చేసి మహా పడిపూజను కనులవిందుగా చేపట్టారు.భక్తులందరూ ఏకకంఠంతో చేసిన "స్వామియే శరణం అయ్యప్ప" శరణుఘోషలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అనంతరం మాలధారులు, భక్తులకు రాత్రి అల్పాహార వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, పట్టణ ప్రముఖులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.